ప్రజాశక్తి

ఆదివారం 17 సెప్టెంబర్ 2023 | 8 పేజీలు

ప్రకాశం | బాపట్ల

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- కాపు పేదల అభ్యున్నతికి కృషి
- జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కాపులలో పేదలైన వారి అభ్యున్నతికి ప్రభుత్వం కషి చేస్తుందని జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్ అన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ ఫలాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. కాపు నేస్తం నాల్గో విడత ఆర్థిక సహాయం నగదు పంపిణీ కార్యక్రమాన్ని నిడదవోలు నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించగా జిల్లాలో ప్రజలంతా తిలకించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. స్థానిక స్పందన సమావేశ మందిరంలో శనివారం లాంఛనంగా జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీధర్, ఏ.పి లెజిస్లేటివ్ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి చేతుల మీదుగా ప్రారంభిస్తూ కాపు మహిళలకు నగదు పంపిణీ చేశారు. కాపు మహిళల ఆర్థిక అభివద్ధికి ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందన్నారు. 45 ఏళ్ల నుంచి 60 సంవత్సరాల లోపు మహిళలకు ప్రభుత్వం ఆర్థిక సహాయ అందిస్తుందన్నారు. జిల్లాలో 11,469 మంది కాపు మహిళలకు రూ.17.20 కోట్ల నగదును నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేసిందన్నారు. మానవతాదక్పథంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఏ.పి లెజిస్లేటివ్ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. ప్రభుత్వ సేవలు ఇంటివద్దకే అందుతున్నాయన్నారు. పేదల సంక్షేమం కోసం 25 పథకాలను అమలు చేస్తున్నారని వివరించారు. గడిచిన నాలుగేళ్లలో కాపులకు సమన్యాయం జరిగిందన్నారు. సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రిగా ఆయన ఎంతో ప్రాచుర్యం పొందారని తెలిపారు. కులమతాలు, రాజకీయాలకు అతీతంగా కాపులకు సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి అమలుచేస్తున్నారని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి తెలిపారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు నగదు అందిస్తుందన్నారు. ప్రజల ▶ 2లో

ప్రజల ఆశలపై జగన్ నీళ్లు చల్లారు..

- వెలిగొండ నిర్మాణంలో అవినీతి ప్రవాహం
- కేంద్రాన్ని నిలదీయలేని స్థితిలో అధికార, ప్రతిపక్ష నాయకులు
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్

పాదయాత్రలో పాల్గొన్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్, బృందం నేతలు

ప్రజాశక్తి-కనిగిరి

వైయస్ రాజశేఖర్‌రెడ్డి లాగా ఆయన కుమారుడు అయితే వెలిగొండ ప్రాజెక్టు త్వరగా పూర్తవుతుందని జిల్లా ప్రజలు ఆశపడి ఆదరించారని.. కానీ ప్రజల ఆశలపై సీఎం జగన్మోహన్‌రెడ్డి నీళ్ల చల్లారని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ విమర్శించారు. సిపిఎం పోరుబాట పాదయాత్రలో భాగంగా కనిగిరి పట్టణంలోని పామూరు బస్టాండ్ సెంటర్లో సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసికేశవరావు అధ్యక్షతన బహిరంగ సభ శనివారం నిర్వహించారు. సభలో ఎం.ఎ.గఫూర్ మాట్లాడుతూ ఓట్ల కోసం కాకుండా ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాట పాదయాత్ర చేస్తోందన్నారు. ప్రకాశం జిల్లా బాగా వెనుకబాటుకు గురైందని, వెనుకబడిన జిల్లాగా ప్రకటించి అభివద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించడానికి పాలకవర్గానికి అభ్యంతరం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభమై 16 సంవత్సరాలైనా పూర్తి కాలేదని, ఈ ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి ప్రవాహం సాగుతోందని, కాంట్రాక్టర్ల ప్రయోజనమే ధ్యేయంగా పాలకులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. 30 సంవత్సరాలు అధికారంలో తామే ఉంటామని జగన్ చెబుతున్నాడని అంతకాలం ఉన్నా వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాదన్నారు. విభజన సమయంలో రాష్ట్రానికి ఇస్తామన్న ప్రత్యేక ప్యాకేజీ ఏమైందని దానిని రాబట్టేందుకు, కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు వైసిపి, టిడిపి ఎందుకు వెనుకాడుతున్నాయని విమర్శించారు. ఏపీ అభివద్ధికి ప్రణాళిక లేకుండా పదవులు కాపాడుకునేందుకే సీఎం ఆరాటపడుతున్నారని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌డి.హనీఫ్ మాట్లాడుతూ జిల్లా అభివద్ధికి ప్రణాళిక ప్రకారం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలేటిపల్లి రిజర్వాయర్ కాలువల నిర్మాణం కోసం రూ.ఏడు కోట్లు కేటాయించాలని కోరారు. ట్రిబుల్ ఐటీ కళాశాల, నిమ్జ్, దొనకొండ కారిడార్ ఎటుపోయాయని నాయకులు ఏం చేస్తున్నారని అన్నారు. వలస వచ్చే నాయకులకు నాయకులకు ఆ ప్రాంతాల అభివద్ధి, ప్రజల సమస్యలు పట్టవని అటువంటి ▶ 2లో

బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్

కొవ్వొత్తులతో ర్యాలీలో పాల్గొన్న దామచర్ల జనార్ధన్, తెలుగు మహిళలు

కొవ్వొత్తులతో మహిళల ర్యాలీ

- దామచర్లను అడ్డుకున్న పోలీసులు
- పోలీసు వలయాన్ని ఛేదించి.. సాగిన జనార్ధన్, మహిళలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగు మహిళలు శనివారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శనలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పాల్గొన్నారు. స్థానిక కర్నూల్‌రోడ్డు, బైపాస్ వద్ద కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న దామచర్ల జనార్ధన్‌రావును పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. తాము శాంతియుతంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తుంటే పోలీసులు అడ్డుకోవటం ఏమిటని ప్రశ్నించారు. అనంతరం పోలీసుల వలయాన్ని ఛేధించుకొని దామచర్ల జనార్ధన్‌రావు, టిడిపి నాయకులు, తెలుగు మహిళలు స్థానిక అద్దంకి బస్టాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది. స్థానిక అద్దంకి బస్టాండ్ వద్ద ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొవ్వొత్తుల ర్యాలీలో దామచర్ల సతీమణి నాగసత్యలత, తెలుగు మహిళలు మండవ లావణ్య, టి.అనంతమ్మ, ఆర్ల వెంకటరత్నం, నిడమానూరి పావని, కె.కుసుమ కుమారి, బీరం అరుణ, పసుపులేటి సునీత, షేక్ ఆరిఫా, దాసరి సునీత, నాళం నరసమ్మ, డి.అనూజ, యు.నాగేంద్రమ్మ, నాగేశ్వరమ్మ, తెలుగు మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెరుగుతున్న ఖరీఫ్ సాగు

ఇప్పటివరకూ 32 శాతం విస్తీర్ణంలో పంటలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఈ నెలలో వర్షాలు కురవడంతో ఖరీఫ్ సాగు పెరుగుతోంది. రైతులు విత్తనాలు వేస్తున్నారు. ఇప్పటికే సాగైన పంటలు పెరుగుతున్నాయి. వర్షాభావంతో ఆగిపోయిన పంటల స్థానంలో కొన్ని ప్రత్యామ్నాయ పంటలను రైతులు సాగు చేసుకుంటున్నారు. ఈ నెలలో సాధారణ వర్షపాతం 128.7 మి.మీ.లు ఉండగా ఇప్పటికే 98 మి.మీ.ల వర్షం కురిసింది. దీంతో సాగు మళ్లీ ఊపందుకుంది. ఈ నెలలోనే సాగు పెరిగింది. ఖరీఫ్‌లో సాధారణ విస్తీర్ణం 5.36 లక్షల ఎకరాలుండగా ఇప్పటివరకూ 1,72,745 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. వరి 3428 ఎకరాలు, జొన్న 34 ఎకరాలు, సజ్జ 3519 ఎకరాలు, మొక్కజొన్న 2257 ఎకరాలు, కొర్ర 25, కంది 24,228 ఎకరాలు, నువ్వు 840 ఎకరాలు, ఆముదం 1,104, పత్తి 14,990 ఎకరాల్లో వేశారు. పొగాకు 783, మిర్చి 9,669 ఎకరాలు, కూరగాయలు 995 ఎకరాలలో వేశారు. మినుముకు అనుకూలంగా ఉంది. రబీ కూడా రావడంతో రైతులు ఏఏ పంటలు ▶ 2లో

అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు తగదు

ప్రజల ఆశలపై జగన్ నీళ్లు చల్లారు

(మొదటిపేజీ తరువాయి)

వారిని ఆదరించితే ప్రయోజనం శూన్యం అన్నారు. ఈనెల 23న జిల్లా కలెక్టరేట్ వద్ద ప్రజా సమస్యలపై ఉద్యమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ తగినంత మేర జిల్లాలో వర్షాలు కురవని కారణంగా పంటలు సమృద్ధిగా సాగు చేయలేని పరిస్థితి నెలకొందని, అరకొరగా సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. సాగు తాగునీటి సమస్యను జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్నారని, 11 స్కీమ్లు నీరు లేక మూలన పడ్డాయని అన్నారు. పార్టీ అభివద్ధి కోసం విజయసాయిరెడ్డి నియోజకవర్గాల సమీక్ష సమావేశం నిర్వహించారని, ప్రజల సమస్యలపై కాదని అన్నారు. ప్రజా సమస్యలు పట్టని పశ్చిమ ప్రాంతంలోని అధికార పక్షానికి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలను ఆ ప్రాంత ప్రజలు శ్రీశైలం డ్యామ్ లో కలుపడం ఖాయమన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా ప్రకటించాలని, వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలని, పరిశ్రమలు స్థాపించాలని కోరారు. నాయకులు ప్రజల సమస్యలు గాలికి వదిలి భూ కబ్జాలు , ఆక్రమణలు, విక్రయాలు చేస్తూ భూ కబ్జాల గద్దలుగా మారారని విమర్శించారు. జిల్లా నాయకులు కే రమాదేవి మాట్లాడుతూ కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో కనీసం పోస్టుమార్టం నిర్వహించలేని దుస్థితి నెలకొని ఉందని, ప్రజలకు వైద్య సేవలు సమర్థవంతంగా అందని పరిస్థితి నెలకొంది అన్నారు. తండ్రి చేతిలో దారుణ హత్యకు గురైన బాలిక మంజుల కుటుంబానికి అండగా నిలిచి ప్రభుత్వం నుంచి అందవలసిన సాయం అందే వరకు పోరాటం చేయడం జరుగుతుందన్నారు. కనిగిరి మున్సిపాలిటీలోని 20 వార్డులలో సిపిఎం శ్రేణులు ప్రజల సమస్యలపై స్వీకరించిన అర్జీలను బహిరంగ సభ లో నాయకులకు అందజేశారు. వెలిగండ్ల మండలం గన్నవరం బ్రిడ్జిని పూర్తి చేయాలని కోరుతూ సిపిఎం నాయకులు రాయళ్ల మాలకొండయ్య వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెల్లంపల్లి ఆంజనేయులు, రఘురాం, వి బాలకోటయ్య, రఫీ, కే మాల్యాద్రి, కల్పన, సిహెచ్ వినోద్, ఊసా వెంకటేశ్వర్లు, పిల్లి తిప్పారెడ్డి, బడుగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

(మొదటిపేజీ తరువాయి)

వ్యయప్రయాసలను గుర్తించి సచివాలయాల వద్ద నుంచే పరిపాలన అందిస్తుందన్నారు. అర్హతలే ప్రమాణికంగా నిర్ణయించి పేదలందరికి సంక్షేమ పథకాలు వర్తింపజేయడం అభినందనీయమన్నారు. బాపట్లను జిల్లాగా మార్చి యువతీయువకుల భవిష్యత్తుకు బంగారుబాటలు వేశారన్నారు. బాపట్లలో వైద్య కళాశాల నిర్మించడం సంతోషదాయకమన్నారు. అన్ని సామాజిక వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని అభివద్ధి చెందాలని ఆయన సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని దష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అక్టోబరు నుంచి అమలుచేయనున్నారని తెలిపారు. కార్యక్రమంలో బి.సి సంక్షేమశాఖ ఇన్చార్జి అధికారి, డి.ఆర్.డి.ఏ పీడీ బి.అర్జునరావు, దేవాంగ కార్పొరేషన్ ఛైర్మన్ బి.సురేంద్ర, అగ్రికుల క్షత్రీయ కార్పొరేషన్ డైరెక్టరు కె.చెంచయ్య, వన్యకుల క్షత్రీయ డైరెక్టరు కె.మామిడయ్య, బి.సి కార్పొరేషన్ ఏ.ఇ.ఓ బి.వి.నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న ఖరీఫ్ సాగు

(మొదటిపేజీ తరువాయి)

వేయాలో ఇంకా స్పష్టంగా లేరు. మరోవైపు వరి కూడా లేనందున రబీలో సాగర్ ప్రాంతంలో ఆరుతడి పంటలకే వెళ్లాలి. ఇపుడు పంటల మార్పిడి ప్రయోగం చేయాల్సి ఉంది. శనగకు అవకాశం ఉంది. గతంలో నీళ్లు లేనప్పుడు కూడా సాగర్ ఆయకట్టులో శనగ, మినుము వంటి పంటలు వేసుకున్నారు. గతంలో వేరుశగన ఎక్కువగా సాగుచేసే వాళ్లు. పందుల బెడదతో సాగర్‌ఆయకట్టులో వేరుశగన సాగు వదిలేశారు. ఇపుడు అలాంటి పంటలపైనా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి: డిఎస్‌పి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

డీఎస్పీ జి వీరరాఘవరెడ్డి

మార్కాపురం సబ్ డివిజన్ వ్యాప్తంగా ఉన్న 12 పోలీస్ స్టేషన్ల పరిధిలో వినాయక చవితి మండపాలు ఏర్పాటు చేసు కునే నిర్వాహకులు ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని మార్కాపురం డిఎస్‌పి జి వీర రాఘవరెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది కమిటీ సభ్యులుగా ఏర్పడి వారి వివరాలను సంబంధిత పోలీస్ సేష్టన్‌కు తెలిపి గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. అలాగే ఏదైనా ఒక స్థలంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసుకునేట్లయితే సంబంధిత యజమాని అనుమతి తప్పనిసరి అన్నారు. ఒకవేళ ప్రభుత్వ స్థలంలోనైతే పంచాయతీ, మున్సిపాలిటీ అనుమతి చుట్టుపక్కల వారి సమ్మతితో సేకరించాలన్నారు. విద్యుత్, అగ్నిమాపక శాఖల ఆమోదం కూడా అవసరం అన్నారు. మండపాల్లో దీపారాధన జరిగే సమయంలో అగ్ని ప్రమాదాలు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వినాయక ఉత్సవాల్లో భాగంగా విగ్రహం ఎత్తు బరువు ఉత్సవాన్ని నిర్వహించే రోజుల సంఖ్యను విధిగా తెలపాలన్నారు. నిమజ్జనం సమయంలో అసభ్య ప్రదర్శనలు ఉండరాదని అన్నారు. శబ్ద కాలుష్యం నియంత్రిస్తూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నియమాలైన పగటిపూట 55 డెసిబుల్స్, రాత్రిపూట 45 డెసిబుల్స్ దాటకుండా, బాక్స్ టైపు స్పీకర్లను మాత్రమే వినియోగించాలన్నారు. ఉదయం ఆరు నుంచి రాత్రి పది గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించేందుకు అనుమతి ఉందన్నారు. కమిటీ సభ్యులు రాత్రి సమయంలో మండపం వద్ద తప్పనిసరిగా కాపలాగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలన్నారు.

నిందితులను శిక్షించాలని తహశీల్దారుకు వినతి

ప్రజశక్తి-చీరాల

తమిళనాడులో ఒక సభలో అంబేద్కర్ పై, తమిళ కవి తిరువల్లూర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆర్‌బివిఎస్ మణియన్ ను వెంటనే శిక్షించాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని అన్నారు. శనివారం స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి తహశీల్దారు ప్రభాకర్ రావు కలిసి వినపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, భారత రాజ్యాంగ రూపకర్తపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తప్పని అన్నారు. ఆయన దళితులు, బడుగు బలహీన వర్గాల వారికోసం ఎంతో కష్టపడ్డారని అన్నారు. తక్షణమే అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ జిలానీ బాషా, షేక్ అబ్దుల్ ఖాదర్, ఖాన్ బాషా, బాజి, బికారి బాజి, మోషే, యోహాను, నాయుడు, జాన్సన్, ఇబ్రహీం, షేక్ బుజ్జి పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

షేక్ షబ్బీర్ మధుషా సాహెబ్ S/o నాగూర్ సాహెబ్ అను నేను ప్రకాశం జిల్లా సింగరాయకొండ లోని రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్ కు వస్తుండగా నాబ్యాగ్ పోయింది. అందులో నా ఒరిజినల్ పాస్ పోర్ట్ తో పాటు మరి కొన్ని వస్తువులు పోయినవి. నా పాస్‌పోర్ట్ నెంబర్ M0563675 ఎవరికైనా దొరికినట్లయితే ఈ క్రింది తెలిపిన అడ్రస్‌కు తెలియజేయ గలరని కోరుచున్నాను.

Shaik Shabbeer Madhusha Saheb
S/o Shaik Nagoor Saheb
H.No : 5 - 787
Jammulapalem,Tangutur (Md)
Prakasam(Dt)
Cell : 8143430104

వేలంపాట ప్రకటన

జిల్లా వైద్యశాల, మార్కాపురం, ప్రకాశం జిల్లా.

Rc.No.228/DH/Markapuram/2023 **Date : 16-09-2023**

ఇందు మూలముగా తెలియజేయుట ఏమనగా మార్కాపురం జిల్లా వైద్యశాల యందు గల నిరుపయోగముగా ఉన్న ఇనుప సామగ్రి మరియు పరికరములు వేలం వేయుటకు నిర్ణయించడమైనది. వేలం వేయు తేది: 30-09-2023 సమయం ఉదయం 12.00 గంటలకు జిల్లా వైద్యశాల యందు వేలం వేయుబడును. వేలం వేయుటకు గాని, వేలం నిలిపివేయుటకు గాని, వేలంపాట సంతృప్తికరముగా లేనిచో నిలిపి వేయుటకు గాని మెడికల్ సూపరింటెండెంట్, జిల్లా వైద్యశాల వారికి పూర్తి అధికారము కలదు.

1. ధరఖాస్తుదారు ముందుగా Rs.500.00(అక్షరముల అయిదు వందల రూపాయలు) చెల్లించవలెను (తిరిగి ఇవ్వబడదు)
2. పోటీలో పాల్గొను ధరఖాస్తుదారు ముందుగా Rs.2000.00 (అక్షరముల రెండు వెల రూపాయలు) ధరావత్తు చెల్లించవలెను.
3. పోటీలో నెగ్గిన వారికి తప్ప మిగిలిన వారికి వారి ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లించబడును.

ధరఖాస్తులు స్వీకరించుటకు చివరి తేది: **29-09-2023**

మెడికల్ సూపరింటెండెంట్
జిల్లా వైద్యశాల, మార్కాపురం.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.ఎస్.నెం:136/2022

బూచిరాజు వెంకటస్వామి ...వాది

వర్సెస్

తానిగుండాల శ్రీనివాసుల రెడ్డి మరియు ఇతరులు ... ప్రతివాదులు

టు,

4వ ప్రతివాది
అయిన తానిగుండాల సాయి కృష్ణారెడ్డి తండ్రి వెంకటేశ్వర్లు,

5వ ప్రతివాది
అయిన తానిగుండాల సౌజన్య
తండ్రి వెంకటేశ్వర రెడ్డి,
వీరిద్దరిది నివాసము కంభాలపాడు గ్రామం,
పొదిలి మండలం, ప్రకాశం జిల్లా,ఆంధ్ర ప్రదేశ్.

పై దావాలో మీరు ప్రతివాదులు అయి ఉన్నారు మీరు కావాలని నోటీసులు తీసుకోవడం లేదు. కనుక మీ వాయిదా తేది.25-09- 2023న ఉదయం గం.10:30 ని.లకు పై వారి కోర్టులో మీరు గాని మీ తరపు లాయర్ గారి ద్వారా గాని వాయిదాకు హాజరై ఆన్సర్ దాఖలు చేయవలెను. లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానించబడును తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ప్రదేశం : పొదిలి
తేది : 15-09-2023 ఇట్లు

బొమ్మరాజు సురేష్ కుమార్,
అడ్వకేట్,
పొదిలి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా.
ఫోన్ నెంబర్ : **9866280305**

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.ఏ.నెం:641/2022

ఇన్

ఓ.ఎస్.నెం:136/2022

బూచిరాజు వెంకట స్వామి ... పిటీషనర్

వర్సెస్

తానిగుండాల శ్రీనివాసుల రెడ్డి మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్

టు,

4వ రెస్పాండెంట్
అయిన తానిగుండాల సాయి కృష్ణారెడ్డి
తండ్రి వెంకటేశ్వర్లు,

5వ రెస్పాండెంట్
అయిన తానిగుండాల సౌజన్య తండ్రి వెంకటేశ్వర రెడ్డి, వీరిద్దరిది నివాసము కంభాలపాడు గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా,ఆంధ్ర ప్రదేశ్.

పై జప్తు పిటిషన్లో మీరు రెస్పాండెంట్స్ అయిఉన్నారు మీరు కావాలని నోటీసులు తీసుకోవడం లేదు. కనుక మీ వాయిదా తేది.25-09- 2023న ఉదయం గం.10:30 ని.లకు పై వారి కోర్టులో మీరు గాని మీ తరపు లాయర్ గారి ద్వారా గాని వాయిదాకు హాజరై ఆన్సర్ దాఖలు చేయవలెను. లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానించబడును తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ప్రదేశం : పొదిలి
తేది : 15-09-2023 ఇట్లు

బొమ్మరాజు సురేష్ కుమార్,
అడ్వకేట్,
పొదిలి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా.
ఫోన్ నెంబర్ : **9866280305**

MISSING PASSPORT

సయ్యద్ కరీముల్లా S/o. Late సయ్యద్ దాదాపీరా, సీనియర్ సహాయకులు మండల పరిషత్ కార్యాలయము బెస్తవారిపేట, వారి Passport Application No. HYDU12959191 లో మంజూరై Passport తేది 13-09-2023 న ఉదయం 10-00 గంటలకు కార్యాలయమునకు వచ్చునపుడు, Passport అందులకు సంబంధించిన జిరాక్స్ కాగితము బెస్తవారిపేటలో పోయినది. దొరికిన వారు ఈ క్రింద అడ్రస్ ఇవ్వగలరు.

సయ్యద్ కరీముల్లా
సెల్ : 9440117119

పబ్లిక్ నోటీస్

నా క్లయింటు అయిన ప్రకాశం జిల్లా, కనిగిరి టౌన్, పెరుమాళ్ళ వారి వీధి, డి.నెం. 9-286బి, నివాసి అయిన శెట్టిపల్లి నరసింహారావు గారి కుమారుడు కొండలరావు గారు మాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మంది ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియ జేయునది ఏమనగా.

ఈ క్రింద షెడ్యూలు దాఖలా ఆస్తిని కనిగిరి సబ్ రిజిస్ట్రార్‌లో రిజిస్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం. 2093/2023 ద్వారా కొనుగోలు చేసి సర్వసంపూర్ణ హక్కులతో అనుభవించు చున్నారని మరియు ఈ ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు దస్తావేజు అయిన కనిగిరి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెం. 3530/ 2007ను పోగొట్టుకున్నారని ఎంత వెతికిననూ ఈ రోజు వరకు దొరకలేదని చెప్పి యున్నారు. ఈ విషయమై నా క్లయింటు కనిగిరి పోలీస్ స్టేషన్‌లో కంప్లయింట్ ఇచ్చియున్నారని, సదరు పోలీస్ వారు, సదరు దస్తావేజు దొరకలేదని సర్టిఫికేట్ ఇచ్చియున్నారు. నా క్లయింట్ ఈ ఆస్తిని విక్రయించుట కొరకు షేక్ నాఫిజ్ అహ్మద్, తండ్రి : షేక్ మస్తాన్ అను వారితో విక్రయ అగ్రిమెంటు వ్రాసి ఇచ్చి యున్నారని, సదరు కొనుగోలుదారు లోను నిమిత్తం ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్, ఒంగోలు వారిని సంప్రదించి యున్నారు. ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తిపై ఎవ్వరికైననూ లేదా వ్యక్తులకైనను ఏ విధమైన అభ్యంతరములు లేదా హక్కు, లేదా ఆసక్తి ఉన్నచో పైన పేర్కొనబడిన దస్తావేజు దొరికిన, దయచేసి ఈ క్రింది పేర్కొనబడిన సంతకం దారునికి వ్యక్తిగతంగా గానీ, లేదా అడ్వకేటు ద్వారా గానీ అన్ని దస్తావేజులతో ఈ నోటీసు ప్రచురించిన 10 (పది) రోజులలోగా సంప్రదించగలరు. లేనిచో నా క్లయింటుపైన పేర్కొన్న దస్తావేజులు దొరకలేదని, ఏవిధమైన హక్కులు గానీ, అభ్యంతరములు గానీ లేవని భావించవలసి వస్తుంది. నిర్ణీత గడువు దాటిన తరువాత సదరు ఆస్తికి సంబంధించి వచ్చు ఏ విధమైన క్లైములు నా క్లయింటుగానీ, ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ వారిని గానీ బద్ధ పరచజాలవు.

షెడ్యూలు : ప్రకాశం జిల్లా డి కనిగిరి సబ్ డి కనిగిరి మండలం కనిగిరి నగర పంచాయితీ ఏరియాలోని మాచవరం మజరా శంఖవరం గ్రామంలో కోరుమెట్ట సర్వే నె 298/2 రు య 3.60 సెంట్లలో వ్యష్టి స్థలము మరియు అందులో నేను నిర్మించుచున్న స్లాబు ఇల్లు అనగా నె 8/129 (3) రు డోరు నెంబరుకు సమీపమున గల ఇల్లుకు హద్దులు : తూర్పు : అక్కిరెడ్డి వెంకట రమణారెడ్డి స్థలము, పడమర : చెలికిచెర్ల గోవిందయ్య స్థలము, దక్షిణం : ఈ నెంబరు గట్టు, పొలిమేర, ఉత్తరం : 20 అ॥ రోడ్డు, ఈ హద్దులలోని 110.89 చ॥గ॥ లేక 92.73 మీ॥ స్థలము. ఈ స్థలములోని ఆర్‌సిసి డాబా ఇల్లు

ఇట్లు : చల్లా వెంకటప్పారెడ్డి, అడ్వకేట్,
డి.నెం. 24-1-19, పాత గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురు, ఒంగోలు. సెల్ : 98480 44909

జనరల్ లీగల్ నోటీస్

నా క్లయింట్స్ అయిన 1. షేక్ ఖాదర్ తండ్రి ఖాసిం, 2. షేక్ షమీమ్ తండ్రి షేక్ ఖాదర్ వలి, 3. షేక్ ఖాదర్ భాష తండ్రి షేక్ ఖాదర్ వలి, 4. షేక్ ఆశిఫున్ తండ్రి షేక్ ఖాదర్ వలి, నివాసం ఇస్లాంపేట, పొదిలి గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా, వారు ఇచ్చిన సంజాయిషి పురస్కరించుకొని యావన్మందికి తెలియజేయుట ఏమనగా,

నా క్లయింట్స్ కు సర్వ సంపూర్ణ స్వాధీనా అనుభవ హక్కులు కలిగిన భూమి సర్వే నెంబర్ :2, పూర్తి విస్తీర్ణం య.2-00 సెంట్లు గల భూమి కంభాలపాడు గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లాలో కలదు. కానీ పొదిలి గ్రామమునకు చెందిన బలగాని బుజ్జి ఉరఫ్ సుబ్బారావు, రాములేటి మస్తాన్ మరియు వగైరాలు ఎలాంటి హక్కులు లేకుండా వారి ఇష్టం వచ్చినట్టు వారు అక్రమంగా పరాధీనము చేయుచు ఆక్రమ నిర్మాణములను నిర్మించుటకు విశ్వ ప్రయత్నం చేయుచున్నారు. ఆ విధముగా ఎలాంటి లావాదేవీలు చేసినను అవి చట్టప్రకారం చల్లవని మరియు ఓఎస్ నెంబర్ : 98/1983 మరియు ఓ ఎస్ నెంబర్: 256/1981లో సీతా నాగేశ్వరరావు వాదిగాను ప్రతివాదులైన ముల్లా ఖాదరవల్లి మరియు ముల్లా దస్తగిరి మరియు వగైరాలు దావాలు శ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో తేదీ 22-11-1996న కొట్టి వేసినారు. సదరు చిదా నాగేశ్వరరావు మరియు వారికి సంబంధించిన వారికి ఏమీ హక్కులు లేవని ఖండితముగా తెలపడం అయినది. కావున యావన్మందికి తెలియజేయడమైనది

ప్రదేశం: పొదిలి
తేది: 15-09-2023 ఇట్లు

షేక్ సలీం బాష,
అడ్వకేట్, పొదిలి గ్రామం & మండలం,
ప్రకాశం జిల్లా.
ఫోన్ నెంబర్ : **9966154786**

మట్టితో గణపతి విగ్రహాలు తయారు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని రెయిన్‌బో ఉన్నత పాఠశాలలో ముందస్తు వినాయక చవితి వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత మట్టితో గణపతి విగ్రహాలను తయారు చేయించారు. పేపర్‌పై గణపతి బొమ్మలను గీయించారు. వారిలో ఉన్న నైపుణ్యతను వెలికి తీసి అభినందించారు. అనంతరం బొమ్మల తయారీలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, రెయిన్‌బో ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ దొంతా నిఖిలా కిరణ్, ఉపాధ్యాయులు చంద్ర, రవి, సింహ, విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యాన పంటలు సాగు చేసిన రైతులకు పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరుతూ డ్వామా పీడీ శీనారెడ్డికి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా వివిధ రకాల ఉద్యాన పంటలు సాగు చేసుకున్న రైతులకు చెల్లించాల్సిన బిల్లులు మంజూరు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూర్యనారాయణ, వీరాంజి యాదవ్, వీరారెడ్డి, కోటిరెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి కృషి : ఎంపిపి

ప్రజాశక్తి-తర్లుపాడు

మండలాభివృద్ధికి అందరూ సహకరించాలని ఎంపిపి భూలక్ష్మి రామసుబ్బారెడ్డి కోరారు. మండలపరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండలంలో సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్ల నిర్మాణాల పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ కులాయి ద్వారా తాగునీరు అందిం చనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మలచెరువు సర్పంచ్ షాజహాన్, సూరేపల్లి సర్పంచి నవ్య , వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి : మల్లవరపు

ప్రజాశక్తి-టంగుటూరు

నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వైసిపి మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి తెలిపారు.. రాఘవరెడ్డి శనివారం ప్రజాశకితో మాట్లాడారు. చిన్న చిన్న సమస్యలనేవి ప్రతి కుటుంబంలోనూ ఉంటాయని, పార్టీ కూడా తనకు కుటుంబం లాంటిదే అని తెలిపారు. తొలి నుంచి పార్టీ కోసం పనిచేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడవబోమని తెలిపారు. వైసిపి కొండపి నియోజకవర్గ వరికూటి అశోక్ బాబు, పార్టీ జిల్లా బాధ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి సహకారంతో అంతర్గతంగా గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలలో నెలకొన్న సమస్యలపై చర్చించి పరిష్కారానికి తన శక్తి వంచన లేకుండా కషి చేస్తానన్నారు. రానున్న ఎన్నికల నాటికి మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలను కలుపుకొని అధిష్టానం నిర్ణయించిన పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పోరాటం చేస్తామని చెప్పారు. తనకు మండల అధ్యక్ష పదవి దక్కేందుకు సహకరించిన బాలినేని శ్రీనివాసరెడ్డి, వరికూటి అశోక్ బాబు, వైసిపి నాయకులకు మల్లవరపు రాఘవరెడ్డి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఓజోన్ డే వేడుకలు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

స్థానిక కమల కాన్సెప్ట్ స్కూల్‌లో ఓజోన్ డే, స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ వేడుకలను శనివారం నిర్వహించారు. కమలా విద్యా సంస్థల అకడేమిక్ డైరెక్టర్ సిందుజ పవన్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిందుజా పవన్ మాట్లాడుతూ విద్యార్థులలో సజనాత్మక ఆలోచనలను ప్రభావితం చేసే అంశాలు, మరియు జ్ఞాన సముపార్జన చిన్న నాటి నుంచే అలవర్చుకోవాలన్నారు. ఓజోన్ డే యొక్క ఆవశ్యకత, గ్లోబల్ వార్మింగ్ వల్ల ప్రపంచంలోని మంచు అంతా కరిగి భూమి వేడక్కడం, అనంతరం విద్యార్థులు ఓజోన్ ఆకతిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయుడు పుల్లయ్య, ఉపాధ్యాయులు, స్కూలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న టిడిపి దీక్షలు

ప్రజాశక్తి-మార్కాపురం

టిడిపి అధినేత, మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ ముమ్మాటికీ అక్రమమేనని టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహర దీక్షలు మూడో రోజుకు చేరాయి. శనివారం నాటి దీక్షల్లో టిడిపి లీగల్ సెల్ తరపున ఆ పార్టీకి చెందిన పలువురు న్యాయవాదులు, ఆర్‌ఎంపి వైద్యులు కూర్చున్నారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కుట్ర ఫలితంగా చంద్రబాబు జైలులో ఉన్నారన్నారు. చంద్రబాబుకు కష్టం వచ్చిందని, అందరం అండగా నిలవాలన్నారు. దేశ వ్యాప్తంగా స్కిల్ డెవలప్‌మెంట్‌లో మోసం లేదని ఆ సంస్థ ద్వారా ఉద్యోగాలు సాధించిన యువత చంద్రబాబు కోసం ఆందోళన చేపట్టిందన్నారు. మాజీ సిఎం చంద్రబాబుకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా అరెస్ట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, తర్లుపాడు మండల టిడిపి అధ్యక్షుడు ఉడుముల చిన్నపరెడ్డి, నాయకులు కనిగిరి బాలవెంకటరమణ, సయ్యద్ గఫార్, పఠాన్ ఇబ్రహీం, గురవయ్య, శ్రీనివాసరాజు, మాజీ జడ్‌పిటిసి కందుల రామిరెడ్డి పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును

యర్రగొండపాలెంలో కాగడాలతో ప్రదర్శన

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

భేషరత్తుగా విడుదల చేయాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మూడో రోజు శనివారం కొనసాగాయి. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, సీనియర్ నాయకుడు డాక్టర్ మన్నె రవీంద్ర మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడు అని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఈ ర్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్లు చేకూరి సుబ్బారావు, పయ్యావుల ప్రసాద్, నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, శనగా నారాయణరెడ్డి, చిట్టేల వెంగళరెడ్డి, చేకూరి ఆంజనేయులు, షేక్ జిలాని, షేక్ మస్తాన్‌వలి, షేక్ లి, గురిజేపల్లి జిలాని, తోటా మహేష్ నాయుడు, ఎంఐ ప్రసాద్, కోట్ల గోవిందు, షేక్ ఇస్మాయిల్, చేదూరి కిశోర్, అనుమాలశెట్టి సుబ్బారావు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కాగడాలతో ప్రదర్శన

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును భేషరత్తుగా విడుదల చేయాలని కోరుతూ టిడిపి నాయకులు కాగడాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, టిడిపి నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, షేక్ మస్తాన్‌వలి, వేగినాటి శ్రీనివాస్, షేక్ చిన్నవలి, కాకర్ల కోటయ్య, కామేపల్లి వెంకటేశ్వర్లు, గురిజేపల్లి జిలాని, రామచంద్రరావు, కోటా డేవిడ్, చేకూరి ఆంజనేయులు, ఎంఐ ప్రసాద్, కందుల నారాయణరెడ్డి, శనగా నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన వైసిపి పాదయాత్ర

ప్రజాశక్తి-శింగరాయకొండ

వైఎస్. జగన్మోహన్‌రెడ్డి 2024లో మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుతూ వైసిపి మండల యూత్ అధ్యక్షుడు శీలం రాము ఆధ్వర్యంలో ఈనెల 9న పాత శింగరాయకొండలోని శ్రీవరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం నుంచి శ్రీశైలానికి పాదయాత్ర ప్రారంభించారు. పాదయాత్ర శుక్రవారం రాత్రి శ్రీశైలంలోని శ్రీభ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం వద్ద ముగిసింది. అందులో భాగంగా శనివారం కేక్ కట్ చేశారు. అనంతరం శ్రీమల్లికార్జునస్వామి, భ్రమరాంబికాదేవిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శీలం రాము, వైసిపి కొండపి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త, పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, ఎపిఎస్‌ఆర్‌టిసి జోనల్ చైర్ పర్సన్

పూజలు నిర్వహిస్తున్న బత్తుల సుప్రజారెడ్డి

బత్తుల సుప్రజారెడ్డి, వైసిపి వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, ఎంఎంసి మాజీ చైర్మన్ రాపూరి ప్రభావతి, మాజీ సర్పంచి చుక్క కిరణ్‌కుమార్, సుదర్శి వెంకట్రావు, చొప్పర వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, రోశయ్య, కొక్కిలిగడ్డ హనుమంతరావు, శివ, సురేష్ పాల్గొన్నారు.

ఐటివరంలో కొండ చిలువ కలకలం

ప్రజాశక్తి-పుల్లలచెరువు

పుల్లలచెరువు మండలం ఐటివరం గ్రామ పరిధిలోని కొండారెడ్డి కోస్టాలలో శుక్రవారం రాత్రి పెద్ద పామును చూసి అక్కడి ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. యర్రగొండ పాలెం ఫారెస్ట్ స్నేక్ రిస్క్యూవర్ మల్లికార్జునకు సమాచారం అందించారు. అక్కడికి

కొండచిలువను పట్టుకున్న షేక్ రిస్క్యూవర్

చేరుకున్న మల్లికార్జున 12 అడుగుల పొడవుఉన్న కొండ చిలువను పట్టుకొని గోనె సంచిలో బంధించాడు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ పాములు కనిపిస్తే చంప కూడదన్నారు. తమకు సమాచారం అందించాలన్నారు. పట్టుకున్న కొండ చిలువను నల్లమల అటవీ ప్రాంతంలో వదిలి వేస్తామని ఆయన తెలిపారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న బైకు యువకుడు మృతి

పంగులూరు : బైకు అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ఘనలో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని పంగులూరు- తూర్పు తక్కెళ్ళపాడు గ్రామాల మధ్య శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. రేణింగవరం ఎస్ఐ తిరుపతిరావు కథనం ప్రకారం... పంగులూరు దళిత కాలనీకి చెందిన కటికల క్రాంతి కిరణ్ (25) గత కొంతకాలంగా గుళ్ళపల్లి గ్రోత్ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. రాత్రి 8:30 గంటల సమయంలో డ్యూటీ కోసమని బైకుపై గ్రోత్ సెంటర్‌కు వెళుతున్నాడు. బైకు ఘటన స్థలం వద్దకు వచ్చేసరికి రోడ్డు మలుపు వద్ద అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. దీంతో క్రాంతి కిరణ్ తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

పెద్దదోర్నాల : బైకును అడవి పంది ఢీకొన్న ఘటనలో ఓవ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ ఘటన పెద్దదోర్నాల సమీపంలో శనివారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. మండలంలోని చింతల గూడెంకు చెందిన కుడుముల అంకన్న (48) దోర్నాల ప్రభుత్వ వైద్యశాలలో ఎంఎన్‌ఒగా విధులు నిర్వహిస్తున్నాడు. విధులకు హాజరయ్యేందుకు బైకుపై వస్తున్నాడు. ఈ క్రమంలో అడవి పంది బైకు ఢీకొంది. దీంతో అంకన్నకు తలకు తీవ్ర గాయమైంది. క్షతగాత్రుడిని 108 వాహనంలో దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. పరిస్థితి విషయంగా ఉండటంతో గుంటూరు వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

యర్రగొండపాలెం : బాల్యవివాహాలు జరిపించిన, ప్రోత్సహించిన చట్టరీత్యా నేరమని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం ప్రిన్సిపల్ ఎస్. తిరుమలాదేవి తెలిపారు. ఆర్‌డిటి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలాదేవి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్యవివాహాలు చేయకూడదన్నారు. బాల్య వివాహాలు జరిపిస్తే కలిగే నష్టాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిటి ఎటిఎల్ గిరిజ, సిఒలు సుకుంద, రత్నాబాయి,ఆదినారాయణ పాల్గొన్నారు.

గొర్రెలు, మేకలకు వ్యాక్సిన్

కొమరోలు : మండల పరిధిలోని రాజుపాలెం రైతు భరోసా కేంద్రం పరిధిలోని ద్వారకచర్ల, రౌతుపల్లె, రాజుపాలెం గ్రామాలలో గొర్రెలు, మేకలకు వ్యాక్సిన్ శనివారం ఉచితంగా వేశారు. ఈ సందర్భంగా వెటర్నరీ అసిస్టెంట్ పాలుగుల మోహన్ రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల వ్యాక్సిన్లు రాజుపాలెం ఆర్‌బికెలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అనంతరం ద్వారకచర్ల గ్రామంలో గొర్రెలకు 650, మేకలకు 323 వ్యాక్సిన్ చేశారు. రౌతుపల్లె గ్రామంలో 569 గొర్రెలు, 195 మేకలు, రాజుపాలెంలో 486 గొర్రెలు, 255 మేకలకు వ్యాక్సిన్ వేశారు. మొత్తం 1,705 గొర్రెలు, 773 మేకలకు వ్యాక్సిన్ వేక్సిన్ వేసినట్లు వెటర్నరీ అసిస్టెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం శ్రీరంగ సొసైటీ అధ్యక్షుడు అల్లం రంగస్వామి, ఉపాధ్యక్షులు బత్తుల పాండు, వెటర్నరీ సహాయకుడు షేక్ మౌలాలి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి మండల కన్వీనర్ల నియామకం

యర్రగొండపాలెం : యర్రగొండపాలెం నియోజకవర్గంలో వైసిపి మండల కన్వీనర్లుగా ఇప్పటి వరకూ పని చేసిన వారినే అధిష్టానం తిరిగి నియమించింది. యర్రగొండపాలెం మండల కన్వీనర్‌గా కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, దోర్నాల మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, త్రిపురాంతకం మండల కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి, పెద్దారవీడు మండల కన్వీనర్ పాలిరెడ్డి వెంకటరెడ్డి, పుల్లలచెరువు మండల కన్వీనర్ బివి.సుబ్బారెడ్డిని మండల కన్వీనర్‌గా నియమించారు.

ఘనంగా ఆంగ్రు వజ్రోత్సవ వేడుకలు

శాస్త్రవేత్తలుగా దేశానికి సేవలందించాలి

కళాశాల పూర్వవిద్యార్థుల సందేశం

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

ఆంగ్రూ వజ్రోత్సవ వేడుకలు శనివారం బాపట్ల ఫుడ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో కళాశాల అసోసియేట్ డీన్ వై రాధా మాట్లాడుతూ ఫుడ్ టెక్నాలజి పూర్తి చేసిన వారికి అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. పూర్వ విద్యార్థుల అనుభవాలను ప్రస్తుత విద్యార్థులకు వివరించారు. ఆరోగ్యకరమైన, సంపన్న దేశాన్ని రూపొందించడానికి ప్రస్తుత విద్యార్థులు ఆచరించదగిన విధి విధానాలను వివరించారు. ఏపీ ఏయు చట్టం 1963 జూన్ 12 ద్వారా 1964న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పేరుతో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం స్థాపించబడిందన్న విషయం అందరికీ తెలిసిందే. చారిత్రాత్మక విద్యాలయంలో ఎందరో విద్యార్థులు చదివి గొప్ప స్థానాల్లో ఉన్నారని తెలిపారు. గత 60 ఏళ్లుగా ఆంగ్రూలో నూతన వంగడాలపై పరిశోధనలు

వ్యవసాయ కళాశాల వజ్రోత్సవ సభలో డీన్ వై రాధ

జరుగుతున్నాయని తెలిపారు. పెరుగుతునన జనాభా అవసరాలకు తగ్గట్లు ఆహార ధాన్యం ఉత్పత్తి లక్ష్యాలను చేరుకునే క్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ బిటెక్ కోర్సు అందించే మొట్టమొదటి కళాశాల అన్నారు. రెండు దశాబ్దాలుగా 17బ్యాచ్‌ల విద్యార్థులు ఇక్కడి నుండి ఉత్తీర్ణత సాధించిన చరిత్ర ఉందన్నారు. ముంబై ఆహార విశ్లేషకులు, కళాశాల పూర్వ విద్యార్థి ఎస్ శశికాంత్ గురించి పూర్తి వివరాలు తెలిపారు. చెన్నై లీడ్ ఇన్స్‌పెక్టర్, పూర్వ విద్యార్థి జి సుచరిత ఆడిటింగ్ విభాగంలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని అన్నారు. మైసూర్ సీనియర్ క్వాలిటీ అస్యూరెన్స్ ఆఫీసర్, పూర్వ విద్యార్థి టి సాయి మణిదీప్ పరిశ్రమల్లో పనితనం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. తిరువనంతపురం సిఎస్ఐఆర్, ఎన్ఐఎస్‌టి సైంటిస్ట్, పూర్వ విద్యార్థి డాక్టర్ కె అంజనేయులు ఉద్యోగులుగానే కాకుండా శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశానికి ఉపయోగపడాలన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ కె సౌజన్య, వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల డీన్ డాక్టర్ ఏ మణి, డాక్టర్ పి సాంబశివరావు, డాక్టర్ డిడి స్మిత్, రిటైర్డు డీన్ డాక్టర్ సి సుకుమారన్, డాక్టర్ వి రామసుబ్బారావు, కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్‌వివి సత్యనారాయణ, డాక్టర్ సిహెచ్ సోమేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ విమల బీర, డాక్టర్ బ్లేస్సి సాగర్ పాల్గొన్నారు.

ఓజోన్ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్న జెవివి నాయకులు

జీవరాశికి రక్షణ కవచం ఓజోన్ పొర

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా మండలంలోని వెదుళ్ళపల్లి జెడ్పీ హై స్కూల్‌లో ఓజోన్ పొర పరిరక్షణ ఆవశ్యకతను జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి వివరించారు. సూర్యుని నుండి వెలువడే అతినీల లోహిత కిరణాలను నిలువరించగల ఓజోన్ పొరను రక్షించుకోవాల్సిన బాధ్యత మానవాళిపై ఉందన్నారు. అడవుల సాంద్రతను పెంచుకోవడం, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడం, రిఫ్రిజిరేటర్లు, రసాయన పదార్థాలు వాడకాన్ని తగ్గించడం వంటి చర్యల ద్వారా జీవరాశిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఓజోన్ పొరకు రంధ్రాలు పడ్డాయని శాస్త్ర వేత్తలు హెచ్చరించిన కారణంగా మాంట్రియల్ ప్రోటోకాల్ అమలు తక్షణవసరమని సభకు అధ్యక్షత వహించిన జెవివి జిల్లా నాయకులు వై భాస్కరరావు అన్నారు. కార్యక్రమంలో హై స్కూలు ఉపాధ్యాయులు కె రామచంద్రరావు, రాంబాబు, సుభాని, భవాని, సుప్రియ, కళ్యాణి పాల్గొన్నారు.

సముద్రతీర పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న సంస్థ

స్వచ్ఛ సాగర్.. సురక్షిత సాగర్

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

మండలంలోని సూర్యలంక సముద్ర తీరంలో అంతర్జాతీయ తీర పరిశుభ్రత దినోత్సవం శనివారం నిర్వహించారు. సముద్రతీరంలో ఇన్కయిస్ సంస్థ ఆధ్వర్యంలో సముద్ర తీరాన వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మత్స్యకారులను ఉద్దేశించి మత్స్యకార సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగాని అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 37బీచ్‌లలో ఈ దినోత్సవం జరుగుతుందని అన్నారు. సముద్ర యాప్ గురించి మత్స్యకారులకు వివరించారు. ఈ యాప్‌లో సముద్ర పర్యావరణం, సముద్ర తీరంలో చేపలు పట్టడానికి అనువైన ప్రాంతాలను గుర్తించి సమాచారం ఇవ్వటం, పగడపు దీవుల్లో ఉష్ణోగ్రతను పరిశీలించి ఫ్లోరల్ బ్లీచింగ్ ప్రభావాన్ని విస్తరించే ప్రమాదాన్ని ముందుగానే హెచ్చరిస్తుందన్నారు. సముద్ర జలాల్లో విషపూరిత నాచులు గుర్తించి, పర్యవేక్షిస్తుందన్నారు. కార్యక్రమంలో ఇన్కయిస్ సంస్థ నుండి సైంటిస్ట్ ఆర్ వెంకట శేషు, జి వెంకట సాయి పాల్గొన్నారు.

ఇంటి స్థలం పట్టాలు అందజేస్తున్న ఎంఎల్ఎ కోన రఘుపతి

అర్హులందరికీ ఇళ్ల పట్టాలు ఇస్తాం

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

అర్హులందరికీ నివేశన స్థలాలు ఇస్తామని ఎమ్మెల్యే కొన రఘుపతి అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శనివారం జరిగిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన 28మందికి కొత్తగా మంజూరైన ఇళ్ల స్థలాల పట్టాలని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని కొల్లా వెంకయ్య కాలనీలో 28మందికి పట్టాలు పంపిణి చేశామన్నారు. వీరిలో ఎస్సీ5, బిసి 5, ఓసి 11, ఎస్టి 3, మైనార్టీ 4 ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డిఓ జి రవీంద్ర, తహసిల్దార్ సిహెచ్ సుధారాణి, డీటీ కె శ్రీదేవి, మండల వైసిపి అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి పాల్గొన్నారు.

పవన్‌కు కావాల్సింది చంద్రబాబే..కార్యకర్తలు కాదు

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు

మాట్లాడుతున్న మోపిదేవి వెంకటరమణ

ప్రజాశక్తి - రేపల్లె

స్వార్థ రాజకీయాల కోసం సామాజిక వర్గాన్ని తాకట్టు పెట్టొద్దని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు సూచించారు. టీడీపి, జనసేన పొత్తుపై ఆయన విలేకర్లతో మాట్లాడు తూ రాష్ట్ర రాజకీయాలలో కాపు సామాజిక వర్గానికి అత్యంత గుర్తింపు తెచ్చిన నాయకుడు సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని స్పష్టం చేశారు. చంద్రబాబు కాపులను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకున్నడని ఆరోపించారు. బడుగు వర్గాల ఆశాజ్యోతి, కాపు నేత వంగవీటి మోహన రంగా హత్య కేసులో కీలక పాత్ర పోషించిన చంద్ర బాబుతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పొత్తు పెట్టుకోవటం ద్వారా సొంత సామాజికవర్గానికి ఏ సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం కుటుంబంపై చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు పలు కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసిన విషయం కాపులు మర్చిపోలేదని అన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడి జైలులో ఉన్న చంద్రబాబుపై పవన్ కళ్యాణ్ ఎక్కడలేని ప్రేమను ఒలక పోయటం విచారకరం అన్నారు. టిడిపి, జనసేన పొత్తులపై తీవ్ర విమర్శలు చేశారు. రాజకీయాల కోసం సామాజిక వర్గాన్ని తాకట్టు పెట్టవద్దని అన్నారు. చంద్రబాబు ముఖంలో ఆనందం చూడటం కోసమే పవన్ పోరాటమని ఆరోపించారు. ప్రజల్లో సీఎం జగన్‌కున్న ఆదరణ చూసి పవన్ తట్టుకోలేక పోతున్నారని అన్నారు. సీఎం జగన్ అంటే పవన్, చంద్రబాబు వణికిపోతు న్నారని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్‌కు కావాల్సింది చంద్రబాబు మాత్రమేనని, జనసేన కార్యకర్తలు కాదని అన్నారు. కాపులను మోసం చేసేందుకు వారాహి యాత్ర చేపట్టారని అన్నారు. చంద్రబాబు ఇచ్చిన రూట్లో యాత్ర చేసే పవన్ చంద్రబాబు హయాంలో కాపు ఉద్యమం పై కేసులు పెడితే ఎందుకు మాట్లాడలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. 2014లో పవన్‌ను చూసి బాబుకు ఓటేస్తే కాపులకు ఏమి చేశారని ప్రశ్నించారు. సీఎం జగన్‌ని ఎదుర్కోలేకే ప్రాంతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్య బాబు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మండలి అంజయ్య పాల్గొన్నారు.

ఎంపిపి శ్రీకృష్ణయ్యను సత్కరిస్తున్న నేతలు

వైసిపి కన్వీనర్‌గా జాలాది

ప్రజశక్తి - నగరం : వైసీపీ నూతనంగా అధ్యక్షునిగా జాలాది మునియ్య నియమితులయ్యారు. ఆయన ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్యను మర్యాద పూర్వకంగా కలిశారు. తన నియమానికి సహకరించిన రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు, ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్యకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పూడివాడ పిఎసిఎస్ ఛైర్మన్ పద్యాల బుల్లియ్య, సర్పంచ్ పాగోలు సుజాత వెంకటేశ్వరరావు, ఎంపిటిసి మన్నెం పద్మావతి శివయ్య పాల్గొన్నారు.

వైసిపి అధ్యక్షునిగా పైనం

పైనం ఏడుకొండలురెడ్డి

ప్రజాశక్తి - చెరుకుపల్లి : వైసిపి మండల అధ్యక్షునిగా పైనం ఏడుకొండల రెడ్డి నియమితులయ్యారు. మండలంలో విద్యా సంస్థలు నెల కొల్పారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ద్వారా గ్రామీణ ప్రాంతంలో అత్యున్నత స్థాయి విద్యను అభ్యసించేలా కృషి చేస్తున్నారు. ఆయన నియామకం పట్ల నాయకులు, కార్యకర్తలు, ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

న్యాయమే గెలిచింది : డాక్టర్ అమృతపాణి

సమావేశంలో మాట్లాడుతున్న అమృతపాణి

ప్రజశక్తి - చీరాల

స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో అవినీతికి పాల్పడిన చంద్రబాబును న్యాయస్థానం జైలుకి పంపించిన విషయంలో న్యాయమే గెలిచిందని వైసిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అమృతపాణి అన్నారు. చంద్ర బాబు అరెస్టు నేపథ్యంలో టీడీపీ నేతలు చేస్తున్న విమర్శలను ఆయన ఖండించారు. స్థానిక అమ్మ కంటి హాస్పిటల్లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్కిల్ డెవలప్మెంట్ పేరుతో రూ.300 కోట్లుకుపైగా అవినీతికి పాల్పడ్డారనే పక్క ఆధారాలతోనే సిఐడి అరెస్టు చేసి కోర్టుకు తరలించిందని అన్నారు. న్యాయస్థానం పూర్తి దర్యాప్తు చేపట్టి రాజమండ్రి సెంట్రల్ జైలుకు రిమాండ్‌పై పంపిం దన్నారు. టిడిపి నేతలు ఉద్దేశ పూర్వకం గానే న్యాయస్థానాన్ని తప్పు దోవ పట్టించే అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. వాడరేవుకు చెందిన హరిజిల్లి ప్రసాదు బాపట్ల జిల్లా మత్స్యకార సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులు అవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో సత్కరించారు. ముక్కోణంపార్కు సెంటర్లో పాలకవర్గం ఏర్పాటు చేస్తున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణంలో విషయంలో దళితుల మనోభావాలను గౌరవిస్తూ పార్లమెంట్ నమూనాతో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు చుండూరు వాసు, సిహెచ్ చిరంజీవి, దేవరపల్లి కుమార్ బాబు, బొంతగర్ల బాబురావు, గోసాల అశోక్ పాల్గొన్నారు.

వైసిపి పట్టణ అధ్యక్షునిగా బాజ్జీ

కోండ్రు బాజ్జి

ప్రజశక్తి - చీరాల

వైసిపి పట్టణ అధ్యక్షునిగా సీనియర్ నాయకులు కోండ్రు బాజ్జి నియమితులయ్యారు. పార్టీ ఆవిర్భావం నుండి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. 2010 నుండి 2017 వరకు యువజన రాష్ట్ర జనరల్ సెక్రటరీగా, 2017నుంచి రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. తనను ప్రతిపాదించిన ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ అధ్యక్షునిగా నియమించడంపట్ల పలువురు అభినందించారు.

పేద విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం

ఆర్థిక సహాయం చేస్తున్న ప్రతినిధులు

ప్రజాశక్తి - అద్దంకి

విశ్వబ్రాహ్మన పట్టణ అధ్యక్షులు పొన్నపల్లి బ్రహ్మానందం అధ్యక్షతన జరిగిన సమావేశంలో సోడా బండితో జీవనం సాగిస్తున్న బొప్పూడి కృష్ణ కుమార్తె శ్రావణి బిటెక్ మొదటి సంవత్సరం చదువుతూ ఫీజుకి ఆర్థిక ఇబ్బంది పడుతుండగా సంఘం ఆధ్వర్యంలో దాతలు ద్వారా సేకరించిన రూ.5వేలు శనివారం విద్యార్థిని శ్రావణికి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సంఘం అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసాచారి మాట్లాడుతూ ఆదివారం జరుగనున్న విశ్వకర్మ జయంతిని ప్రభుత్వ పండుగగా గుర్తించడం అభినందనీయమన్నారు. దేశవ్యాప్తంగా బీసీలు అభివృద్ధి కోసం పిఎం విశ్వకర్మ కౌసల్ యోజన పథకం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అర్హులైనవాళ్లు ఆన్‌లైన్‌లో దరకాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి వీరయ్య, వేద పురోహితులు సత్తెనపల్లి శ్రీశైలం, చోడ వెంకట సుబ్బారావు, అనంత మురళి, పొన్నపల్లి మల్లికార్జున, ఏలూరి వీరబ్రహ్మం, ఉయ్యూరు శ్రీరాములు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి.కొండారెడ్డి

ప్రజాశక్తి - కనిగిరి

ప్రకాశం జిల్లా అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి. కొండారెడ్డి కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం, జిల్లా అభివద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన పోరుబాట–పాదయాత్ర కనిగిరి మండలంలో శనివారం నిర్వహించారు. మండల పరిధిలోని శ్రీరంగాపురం ఇరిగినేని కాలనీ నుంచి ప్రారంభమైన పాదయాత్రకు వెలిగండ్ల మండలం సిఐటియు నాయకులు స్వాగతం పలికారు. ఇరిగినేని కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని, వలసలు నివారణ కోసం ఉపాధి కల్పించేలా చూడాలని పాదయాత్ర బృందానికి గ్రామస్తులు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు వినతి పత్రం అందజేశారు. శ్రీరంగాపురం నుంచి కనిగిరి పట్టణంలోని చెక్ పోస్ట్ వద్దకు చేరుకున్న పాదయాత్ర బందానికి కనిగిరి పట్టణ కార్యదర్శి పిసి. కేశవరావు ఆధ్వర్యంలో సిపిఎం శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి పూల వర్షం కురిపించారు. ఒంగోలు బస్టాండ్, బొడ్డు చావిడిసెంటర్, నాజ్ సెంటర్, ఎంఎస్ఆర్ రోడ్, వైఎస్ఆర్ రోడ్ మీదుగా పామూరు బస్టాండ్ సెంటర్‌లోని బహిరంగ సభ ప్రదేశానికి పాదయాత్ర బందం చేరింది. ఎరుపుజెండాలతో కనిగిరి పురవీధులు ఎరుపెక్కాయి.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న పాదయాత్ర బృందం

పాదయాత్ర బృందానికి స్వాగతం పలుకుతున్న ప్రజలు

బహిరంగ సభ లో పాల్గొనేందుకు విచ్చేసిన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ. గఫూర్ పాదయాత్రలో పాల్గొన్నారు. బహిరంగ సభ అనంతరం పాదయాత్ర శంకవరం, చింతలపాలెం, ఈదల వాగు మీదుగా అజీస్ పురానికి చేరింది. పాదయాత్రను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి.కొండారెడ్డి మాట్లాడుతూ పశ్చిమ ప్రాంత అభివద్ధి చెందాలంటే వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. పాలకులు ఆ వైపుగా దష్టి సారించకపోవడం దురదష్టకరమన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించలేని నాయకులను నిలదీయాలన్నారు. ట్రిపుల్ ఐటి, నిమ్స్, దొనకొండ కారిడార్ ఏర్పాటు చేయాలన్నారు. వలసల నివారణకు పరిశ్రమలు స్థాపించాలన్నారు. కనిగిరి ప్రజలకు ఇంటింటికి కులాయి ద్వారా సురక్షిత జలాలను అందించే ప్రాజెక్టులను త్వరితగతన పూర్తి చేయాలని కోరారు.కనిగిరి ప్రభుత్వ వైద్యశాలను 100 పడకల వైద్యశాలకు మార్చాలన్నారు. మత్తు డాక్టర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. పాదయాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, నాయకులు వెల్లంపల్లి ఆంజనేయులు, రఫీ, కె.మాల్యాద్రి, సిహెచ్.వినోద్, పి.కల్పన, కె.రమాదేవి, వి.బాలకోటయ్య, బి..రఘురాం పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరలు తగ్గించాలి

సిపిఎం నగర కమిటీ డిమాండ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

నిత్యావసర వస్తువులు, విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని సిపిఎం ఒంగోలు నగర్ కమిటీ డిమాండ్ చేసింది. స్థానిక 27, 28, 29 , 30 డివిజన్‌లలో సిపిఎం ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రచార జాత శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు, నగర కార్యదర్శి జి.రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. పెట్రోల్, గ్యాస్, డీజిల్, విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించడం, ఉద్యోగ. ఉపాధి కల్పించడంలో విఫలమైనట్లు విమర్శించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీ పోస్టులు భర్తీ చేయాలన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలో వైసిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిఎం జగన్‌మోహన్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని, ప్రజా సంక్షేమం పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి నాలుగున్నర ఏళ్ళు పూర్తయినా ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీ పోస్టులు భర్తీ చేయ లేదన్నారు. మెగా డిఎస్‌సి ప్రకటించకపోవడం దుర్మార్గమన్నారు. ప్రజలు, కార్మికులు యువకులు, వైసిపి, బిజెపి నియంతృత్వ పాలనకు చరమగీతం పాడే సమయం వచ్చిందన్నారు. ప్రకాశం జిల్లాను వెనకబడిన జిల్లాగా గుర్తించాలన్నారు. జిల్లా అభివృద్ధికి రూ.10 వేల కోట్లు ప్రకటించాలన్నారు. ఒంగోలు సమగ్ర అభివద్ధికి చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి తంబి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు ఎస్‌డి.హుస్సేన్, తంగిరాల మహేష్, కొర్నెపాటి శ్రీనివాసరావు, శాఖ కార్యదర్శిలు జి. ఆదిలక్ష్మి ,నరసింహారావు, రత్నకుమారి, బాలకష్ణ, కె.గోపి, టి.విజయ తదితరులు పాల్గొన్నారు.

ప్రచార జాతాలో సిపిఎం నగర నాయకులు

ఆశ్రమ కమిటీ గౌరవాధ్యక్షురాలిగా కనకదుర్గ

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం సమీపంలోని దేవరాజుగట్టు వద్దగల శ్రీకాశినాయన ఆశ్రమం కమిటీ గౌరవాధ్యక్షురాలిగా డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. డాక్టర్ ఎం.రామిరెడ్డి కూడా గౌరవాధ్యక్షులుగా నియమితులయ్యారు. డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ పుట్టిన రోజు వేడుకలు కాశినాయన ఆశ్రమంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమం అభివృద్ధి కోసం రూ. 6 లక్షల చెక్కును ఆలయ కమిటీ అధ్యక్షుడు గుంటక సుబ్బారెడ్డికి అందజేశారు. గోశాల నిర్వహణ కోసం మరో రూ. 10వేలు అందజేశారు.ఈ కార్యమంలో ఆశ్రమ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న డాక్టర్ కనకదుర్గ

గృహ నిర్మాణాలు పరిశీలన

ప్రజాశక్తి-పుల్లలచెరువు

జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న గహాలను ఎంపిడిఒ మరియదాసు హౌసింగ్ సిబ్బందితో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు. పక్కా గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు వేగవంతంగా మంజూరు చేస్తామని తెలిపారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్, ఇంజినీరింగ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒకు రైతు సంఘం వినతి

ప్రజాశక్తి-తర్లుపాడు

తీవ్ర వర్షాభావం నేపథ్యంలో తర్లుపాడును కరువు మండలంగా ప్రకటించాలని రైతు సంఘం మండల నాయకుడు ఏరువ పాపిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంపిడిఒ నరసింహులుకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి మాట్లాడుతూ తీవ్ర వర్షాభావంతో రైతులు సాగు చేసిన పంటలు నీరు లేక ఎండిపోతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో తర్లుపాడును కరువు మండలంగా ప్రకటించాలని ఆయన కోరారు.

ముందస్తు అనుమతి తప్పనిసరి : సిఐ

త్రిపురాంతకం : వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహాలు, మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పని సరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని త్రిపురాంతకం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పాపారావు తెలిపారు. అనుమతులు లేకుండా మండపాలు ఏర్పాటు చేసిన, ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రకాశాన్ని వెనుకబడిన జిల్లాగా గుర్తించాలి

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రకాశాన్ని వెనుకబడిన జిల్లాగా గుర్తించి, జిల్లా అభివద్ధి కోసం రూ.10 వేల కోట్ల ప్యాకేజీని ప్రకటించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కెజి. మస్తాన్ డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరుబాట– పాదయాత్ర వివరాలను శనివారం ఆయన ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17న కొండపి నియోజకవర్గం లోని పొన్నలూరు మండలం పరుచూరివారిపాలెం గ్రామంలోకి సిపిఎం పాదయాత్ర ప్రవేశిస్తుందన్నారు. ఈనెల 19న కొండపి నియోజకవర్గం లోని పెరిదేపి గ్రామంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ రైతులకు ఎంతో ప్రయోజనకరమైన సంగమేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి వెంటనే నిధుల కేటాయించి పనులు ప్రారంభించాలన్నారు. దీనివల్ల వందలాది ఎకరాలకు సాగునీరు అంది భూమి సస్యశ్యామలంగా మారుతుందన్నారు. ప్రాజెక్టు నిర్మాణం వల్ల రాకపోకలకు ఇబ్బందులెదురయ్యే అవకాశం ఉన్నందున పరుచూరి వారి పాలెం, కొల్లూరువారిపాలెం గ్రామాల మధ్యలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకుడు టంగుటూరి రాము తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కెజి. మస్తాన్

వైసిపి మండల అధ్యక్షుడిగా సత్యనారాయణ యాదవ్

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మండల పరిధిలోని రాయవరం గ్రామానికి పిన్నెబోయిన సత్యనారాయణ యాదవ్ వైసిపి మండల అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు అధికారికంగా శనివారం ఉత్తర్వులు అందాయి. సత్యనారాయణ యాదవ్‌కు తండ్రి సుబ్బయ్య పంచాయతీ సర్పంచిగా పనిచేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని తెలిపారు. తనకు వైసిపి మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే సౌగార్జున రెడ్డికి ఈ సందర్భంగా సత్యనారాయణ యాదవ్ కతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-తర్లుపాడు

ఈ నెల 15న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో హాకీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో తాడివారిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్–17 బాలుర విభాగంలో పి.వెంకటేశ్వర్లు, కాశయ్య, ఎంవి.కార్తీక్, అండర్ –17 బాలికల విభాగంలో ఎం.భానుశ్రీ, ఎం భవాని, సిహెచ్.స్వర్ణ, అండర్–14 బాలుర విభాగంలో ఎన్. శ్రీరామ్,ఎన్.లక్ష్మణ్, టి.వెంగల్‌రెడ్డి, సిహెచ్.గిరిబాబు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు, వారికి శిక్షణ ఇచ్చిన పిఇటి మోడీ రాజ శేఖర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజీమ్ బాషా, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

తులసిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్ర జట్టుకు ఎంపిక

శింగరాయకొండ : జిల్లా స్కూల్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మైనంపాడులోని ప్రభుత్వ హైస్కూల్ మైనంపాడులో ఈ నెల 15న అండర్ –14 హాకీ జిల్లా జట్టు ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికల్లో శింగరాయకొండ మండలం పాతశింగరాయకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన చిమటా తులసి ఉత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికైంది. రాష్ట్ర జట్టుకు ఎంపికైన తులసిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్.పద్మజ, వ్యాయమ ఉపాధ్యాయుడు ఎమ్‌డి. అన్వర్, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ చిమటా సుధాకరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

పింఛన్లు పంపిణీ

మార్కాపురం : స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డులో నూతనంగా మంజూరైన పింఛన్లను ఆ వార్డు కౌన్సిలర్ కశ్శెట్టి నగేష్‌కుమార్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగేష్‌కుమార్ మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పింఛను రూ. 3వేలకు పెంచబోతున్నారన్నారు. ప్రతి నెలా 1న వాలంటీర్లు ఇంటికి వచ్చి పింఛను ఇవ్వడం పింఛనుదారులకు ఉపయోగంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు కౌన్సిలర్ చాటకొండ చంద్రశేఖర్, వైసిపి నాయకులు దాసరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నిరసనపై పోలీసు నిర్బంధం

- ఎంఎల్ఎ గొట్టిపాటి అరెస్టు
- బాపట్లలో తోపులాట
- వేమూరులో పాదయాత్ర

ప్రజాశక్తి - అద్దంకి

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా పట్టణంలో టిడిపి నాయకులు కాగడాల ప్రదర్శన నిర్వహించారు. కాగడాల నిరసన ప్రదర్శనలో పాల్గొన్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ 41నోటీసులు అందజేశారు. నిరసన వ్యక్తం చేసేందుకు అనుమతి లేదని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చీరాల డిఎస్పి ప్రసాదరావు ఆదేశాల మేరకు సిఐ బి రమేష్ బాబు ఎంఎల్ఎను అదుపులోకి తీసుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. టిడిపి కార్యకర్తలు పోలీసు వాహనాన్ని అడ్డుకున్నారు. దీంతో పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. దీంతో పట్టణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

పోలీసు నిర్బంధంలో ఎంఎల్ఎ గొట్టిపాటి

టిడిపి ఆఫీసు వద్ద పోలీసులతో తోపులాట

బాపట్ల : చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో రిలేదీక్షలు, కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనకు మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ప్రదర్శనను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు, టిడిపి నాయకులు మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం జరిగింది. డిఎస్పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిఐ శ్రీనివాసులు, ఎస్సై మహమ్మద్ రఫీ సిబ్బందితో అడ్డుకున్నారు.

చీరాల : చంద్రబాబు అరెస్టు దుర్మార్గమని టిడిపి ఇన్చార్జ్ ఎంఎం కొండయ్య అన్నారు. అరెస్టుకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

భట్టిప్రోలు : టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని, తక్షణమే విడుదల చేయాలంటూ పాదయాత్ర నిర్వహించారు. ఆరునెలల్లో టిడిపి అధికారానికి వస్తుందని అన్నారు. అధికారులు చట్టబద్ధంగా పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నక్కా ఆనందబాబు కార్యక్రమంలో టిడిపి నాయకులు కనకాల మధుసూదన్ ప్రసాద్, జొన్నలగడ్డ విజయబాబు, మైనేని మురళీకృష్ణ పాల్గొన్నారు.

చెరుకుపల్లి : చంద్రబాబుపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా కడిగిన ముత్యంలా బయటకు వస్తారని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. చంద్రబాబుపై కేసులకు నిరసనగా టిడిపి ఆధ్వర్యంలో అమృతలూరులో శనివారం జరిగిన రిలే నిరాహార దీక్షలో మాట్లాడారు.

పోలీసు లాఠీ చార్జీలో గాయపడ్డ కార్యకర్తకు పరామర్శ

'గొట్టిపాటి' పరామర్శ

ప్రజాశక్తి - పంగులూరు : మండలంలో అనారోగ్యాలతో బాధపడుతున్న పలువురిని ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ శనివారం పరామర్శిం చారు. మాజీ సిఎం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి విజయవాడ తరలించే సందర్భంలో ముప్పవరం వద్ద జాతీయ రహదారిపై జరిగిన లాఠీచార్జిలో కంటికి గాయమై తీవ్ర రక్తస్రావమైన పంగులూరు టిడిపి కార్యకర్త పోదా రామాంజనేయులు నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నందవరపు సిద్దయ్యను, పంచర్ షాపులో ప్రమాదవశాత్తు టైరు పేలి గాయపడిన షేక్ మీరావళిని పరామర్శించి ఆరోగ్య విషయం వాకబు చేశారు. ఇటీవల మరణించిన శ్రీరామమూర్తి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను, మండలంలోని ముప్పవరంకు చెందిన దాసరి ఆంజనేయులు, ఇంటూరి హనుమయ్య మోకాలు చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకున్న దుడ్డు ముత్తయ్యను, అనారోగ్యంతో బాధపడుతున్న చింతల అక్కయ్య, వేల్పుల దీనమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా పలకరించి ఓదార్చారు. ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షులు రావూరి రమేష్, మాజీ మండల అధ్యక్షులు కుక్కపల్లి ఏడుకొండలు, మాజీ జడ్పిటిసి కర్రీ వెంకట సుబ్బారావు ఉన్నారు.

చివరి భూములకు నీరివ్వాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్ : కొమ్మమూరు కాలువ చివరి భూములకు సాగునీరందించి వరి పంట సాగు చేసేందుకు అవకాశం కల్పించాలని రైతు సంఘం జిల్లా నాయకులు కందిమళ్ళ రామకోటేశ్వరరావు డిమాండ్ చేశారు. పశ్చిమ ఎత్తిపోతల ద్వారా సమగ్రంగా సాగు నీటిని అందించే అవకాశం ఉన్నా రైతులను ఈ ప్రభుత్వం అయోమయానికి గురి చేస్తుందన్నారు. వారబంది ద్వారా చివరి భూములకు ఏ మాత్రం నీరందించినా వరి పంట పండించే అవకాశం ఉండేదని అన్నారు. వరి తప్ప మిగితా పంటలు పండని భూములు ఎక్కువగా చిన్నగంజాం, కారంచేడు, నాగులుప్పులపాడు మండలాల్లో ఉన్నాయని అన్నారు. కనుక ప్రభుత్వం సాగు నీటిని అందించి వరి రైతులను ఆదుకోవాలని కోరారు.

దీక్షల్లో మాట్లాడుతున్న ఎంఆర్పిఎస్ బి లక్ష్మినరసయ్య

ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

ప్రజాశక్తి - బాపట్ల : ఎస్సీ వర్గీకరణ బిల్లును ఈనెల 18 నుండి 22వరకు జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మహాజన సోష లిస్టు పార్టీ ఆధ్వర్యంలో చీలు రోడ్డు సెంటర్లో చేపట్టిన రిలే నిరసన దీక్షలు శనివా రం 9వ రోజుకు చేరాయి. మంద కృష్ణ మాదిగ సూచనలతో జరుగుతున్న దీక్షల్లో ఎంఎస్పి బాపట్ల జిల్లా అధ్యక్షులు బుడంగుంట్ల లక్ష్మీ నరసయ్య, వేమూరు నియోజకవర్గ ఇన్చార్జి ఎలమాటి దాసు, బాపట్ల పట్టణ కన్వీనర్ తాళ్లూరు రాజేష్, మాసిపోకు వేణు, మాసిపోగు యేసు రత్నం, కటికల అబ్రహం, రేపూరు కిషోర్, పరిసపోగు దేవా, కొమ్మూరి స్వరూప్, కటికల పౌలు పాల్గొన్నారు.

పోలీసు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్ : వినాయక చవితి సందర్భంగా పందిళ్లు ఏర్పాటు చేసుకునేవాళ్లు పోలీసు అనుమతి తీసుకోవాలని సిఐ సూర్యనారాయణ తెలిపారు. అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విగ్రహం ఎత్తు, బరువు, నిమజ్జనం తేదీ, విగ్రహ కమిటి వివరాలు స్టేషన్లో ఇవ్వాలని అన్నారు. రాత్రి 10గంటల తర్వాత మైకులు పెట్టవద్దన్నారు.

జీవాల పోషణలో మెళకువలు అవసరం

ప్రజాశక్తి - చీరాల

జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి

జీవాల పోషణలో పశువుల కాపరులు మెలుకువలు పాటించాలని జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి హనుమం తురావు అన్నారు. శనివారం పట్టణం లోని ఏరియా పశు వైద్యశాలలో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్లో భాగంగా గొర్రెలు, మేకలు పెంపకం దారుల శిక్షణా కార్యక్రమంను నిర్వహించారు. కార్యక్రమంలో డివిజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఎ రమేశ్ బాబు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మరదాప కోటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఆరేపల్లి ఎంపీ యూపీ పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసన కార్యక్రమంలో ఎంఇఒ పి లాజర్, గుల్లపల్లి జెడ్పి ఉన్నత పాఠశాల హెచ్ఎం జి కవిత, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ సుబ్బారావు, హెచ్ఎం కాటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వికలాంగునిపై దాడి చేయటం అమానుషం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

విలేకర్ల సమావేశంలో సాయిబాబు

టిడిపి అభిమానిగా ఉన్న వికలాంగ వ్యక్తిపై వైసీపీ గూండాలు దాడి చేయటం హేయమైన చర్యని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా అన్నారు. స్థానిక టిడిపి కార్యాల యంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దాడిని ఖండించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కుక్కల వెంకటేశ్వరరావు, ఎడ్ల జయశీలరావు, బసవ పున్నయ్య, సిరాజుద్దీన్, ఏసుబాబు ఉన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

గెలుపొందిన కెజిబివి విద్యార్థినులు

నియోజవర్గ స్థాయిలో శుక్రవారం కాకానిపాలెంలో జరిగిన ఆటల పోటీల్లో గుంటుపల్లి కేజీబీవీ విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనపర్చారు. గుంటుపల్లి కేజీబీవీ విద్యార్థినిలు జి రాజేశ్వరి 1500 మీటర్స్ రన్నింగ్‌రేస్‌లో మొదటి స్థానంలో నిలిచింది. డి కోమలి 600మీటర్స్ పరుగు పందెంలో రెండో స్థానంలో నిలిచింది. యోగాలో మొదటి స్థానంలో కె హేమలత, రెండవ స్థానంలో కె చంద్రిక నిలిచారు. డిస్క్ త్రోలో భూమిక రెండో స్థానంలో నిలిచింది. కబాడీ పోటీలలో ఏ లక్ష్మీ ప్రసన్న, జి రాజేశ్వరి, జె దీక్షిత ఉత్తమ ప్రతిభ చూపారు. వీరందరూ జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపిక అయినట్లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కె సరళ కుమారి తెలిపారు.

పాఠశాల పరిశుభ్రతకు వస్తువులు అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వ అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని ఎంపీపీ లలిత కుమారి అన్నారు. స్థానిక ఎంఆర్సి భవనంలో శనివారం ఎంఈఓ 2 దేవరాజ్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు మంజూరైన శానిటేషన్ కిట్లు హెచ్ఎంలకు అందజేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఉదయభాస్కరి, నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ ఉన్నారు.

ఓజోన్ పొర రక్షిద్దాం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

నిజాంపట్నంలో ఓజోన్ అవగాహన ర్యాలి

మండలంలోని ఇడుపులపాడు విద్యా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సభకు పాఠశాల హెచ్ఎం పిడపర్తి పేరిరెడ్డి అధ్యక్షత వహించారు. అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవ ఆవశ్యకత పేరిరెడ్డి విద్యార్థులకు చక్కగా వివరించారు. ఏటా సెప్టెంబర్ 16న అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినం జరుపుతున్నారన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పర్వతనేని పావని, బండార్ అనిల్ కుమార్, అంబటి సురేష్, సిహెచ్ శ్రీవిద్యాలక్ష్మి, పెండ్యాల రాధిక, గోబిదేశీ ఆదినారాయణ, గోరంట్ల సంధ్యారాణి, కంబాలపాటి నర్సయ్య పాల్గొన్నారు.

నిజాంపట్నం : ఓజోన్ పొర పరిరక్షణ మనందరి బాధ్యతని ఎంపీడీవో ఎన్ నాగలక్ష్మి అన్నారు. స్థానిక ఏజీకే పేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అడవుల సంరక్షణ, కాలుష్య నివారణతో ఓజోన్‌కు రక్షణ కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ సునీత, ఉపాధ్యాయులు ఎం తులసీ దాస్ పాల్గొన్నారు.

ఉమ్మడి ప్రకాశం జిల్లా వాలీబాల్ జట్టు ఎంపిక

ప్రజాశక్తి - పంగులూరు

వాలీబాల్ జిల్లా జట్టు ఎంపిక పోటీలు

మండలంలోని బూదవాడ జెడ్పి ఉన్నత పాఠశాలలో ఉమ్మడి ప్రకాశం జిల్లా వాలీబాల్ జట్ల జట్టు ఎంపిక శనివారం జరిగింది. ఎంపిక పోటీలకు జిల్లావ్యాప్తంగా 400 మంది క్రీడాకారులు హాజరయ్యారు. విద్యార్థుల క్రీడా ప్రతిభా ఆధారంగా ఎంపిక జరిగినట్లు పాఠశాల హెచ్ఎం బంగారు కొండ తెలిపారు. అండర్ 14, అండర్ 17 విభాగాలలో బాల, బాలికలకు చెందిన నాలుగు జట్ల ఎంపిక జరిగినట్లు ఎస్‌పిఈ అసోసియేషన్ సెక్రెటరీ నత్తన కృష్ణ, సభ్యులు వేణుగోపాల్, వెంకట్రావు తెలిపారు. క్రీడాకారుల ఎంపికను పిడిలు స్వరూపరాణి, శేషగిరి, రమేష్, సుబ్బలక్ష్మి, వెంకటరావులు చేశారని తెలిపారు. ఒక్కో జట్టుకు 16మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు తెలిపారు.

సూదివారిపాలెంలో నేత్రదానం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

మండలంలోని సూదివారిపాలెంలో రోటరీ ఆధ్వర్యంలో 521వ నేత్రదానం జరిగింది. గ్రామానికి చెందిన గొర్రె ముచ్చు సాంబశివరావు మృతి చెందగా కుటుంబ సభ్యులు రోటరీ అవయవదాన కమిటికి సమాచారం అందించారు. దీంతో గుంటూరు శంకర్ కంటి వైద్యశాల వైద్యులు సూదివారిపాలెం వచ్చి కార్నియాలను సేకరించినారు. నేత్రదానం చేసినందుకు దాత భార్య కేరోబోలు, కుమార్తె శ్రీలేఖ, శ్రీవిద్య, నాగేశ్వరరావులను రోటరీ అవయవ దాన కమిటీ సభ్యులు సోమేపల్లి రామ్మోహన్‌రావు, జెట్టి స్వామి, రోటరీ క్లబ్ అధ్యక్షులు కరి కమలేశ్వరరావు, ట్రెజరర్ సాంబశివరావులను అభినందించారు.

21న కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి - భట్టిప్రోలు

చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ఈనెల 21న మంగళగిరిలోని ఆప్కో కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు చేనేత కార్మిక సంఘం నాయకులు మురుగుడు సత్యనారాయణ, గొట్టుముక్కల బాలాజీలు తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఏడాది జులై 7తో పాలకవర్గం కాలపరిమితి ముగిసిందని తెలిపారు. ఎన్నికలు జరపలేకపోతే ప్రత్యేక అధికారినైనా నియమించాలని కోరారు. సమావేశంలో చేనేత నాయకులు బట్టు నాగమల్లేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆమంచిని కలిసిన మున్నం

ప్రజాశక్తి - వేటపాలెం

ఆమంచిని కలిసిన మున్నం నాగేశ్వరరెడ్డి

వైసిపి పర్చూరు ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ నివాసంలో వైసిపి చినగంజాం మండల అధ్యక్షునిగా నియమితులైన మున్నం నాగేశ్వరరెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆమంచి వెంకట సుబ్బారావు, పిఎసిఎస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, కడకుదురు రామకృష్ణారెడ్డి, సుబ్బారావు చౌదరి, రుద్రమపురం గోవిందు పాల్గొన్నారు.

పట్టణంలో దడ పుట్టిస్తున్న దోమలు

◆ నియంత్రణా చర్యలు చేపట్టని అధికారులు ◆ వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలో దోమలు దడపుట్టిస్తున్నాయి. సాయంత్రం అయితే ఇంటా, బయట ఎక్కడ నిలబడిన దోమలు పీక్కు తింటున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పురపాలక సంఘంలో దోమలు బెంబేలెత్తిస్తున్నాయి. ఎవ్వరి నోట విన్నా దోమలు బాబోయ్ దోమలు అంటున్నారు. నియంత్రణ చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు. సాయంత్రం ఆరు గంటల సమయంలో దోమలు ఈగల గుంపు మాదిరి పురవీధుల్లో దండయాత్ర చేస్తున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే ప్రజలు మలేరియా, విషజ్వరాలు, అక్కడక్కడ డెంగ్యూ జ్వరాలతో బాధపడుతున్నారు. పట్టణంలో దోమలు సంచారం అధికంగా ఉన్న మున్సిపల్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవటం లేదని ప్రజలు ఆరోపిసున్నారు. పట్టణంలో ప్రజారోగ్యానికి పాలకులు, అధికారులు ఏ మాత్రం శ్రద్ధ కనపర్చటం లేదనే విమర్శలు వస్తున్నాయి.

దోమల ఉత్పత్తి కేంద్రాలుగా కాల్వలు

ఏ వార్డులో చూసిన దోమ కాటుతో ప్రజలు జ్వరాల భారిన పడుతున్నారు. గతంలో పారిశుధ్య కార్మికులు ప్రతిరోజు డ్రైనేజీలలో పేరుకు పోయిన మురుగును తొలగించే వారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి వార్డులో వారానికి రెండుసార్లు ఫాగింగ్ చేసేవారు. ప్రస్తుతం పాలకవర్గం వచ్చినప్పటి నుండి ఫాగింగ్ చెయ్యక పోవటంతో దోమలు మరింతగా అభివృద్ధి చెందాయి. మరో ప్రక్క చేపలు, రొయ్యలు, పీతల వ్యాపారులు ప్రధాన రోడ్లపైనే ప్రాసెస్ చేసి వేస్ట్ వాటర్‌ను డ్రైనేజీలోకి వదలటంతో దోమలకు ఆవాసాలుగా మారాయి. మురుగు పారని డ్రెయిన్లు, వర్షం వస్తే తటాకాలను మరిపించే మార్గాలు, చెత్తాచెదారాలు, మురుగు దుర్వాసనలతో పట్టణవాసులు దుర్భర జీవితం గడుపుతున్నారు. శివారు ప్రాంతాలు, మురికివాడల్లో అయితే అన్నీ సమస్యలే. ఇక దోమలు, కుక్కలు, పందులు ఇలా ఎన్నో ఎన్నెన్నో సమస్యలతో పట్టణ ప్రజలు సహజీవనం చేస్తున్నారు. పాలకులు మారుతున్నా సమస్యలు తరగడంలేదు. ఏటికేడు పెరుగుతూనే ఉన్నాయి. ప్రజలు ఆవేదన ఆలకించేవారే లేరు. ముక్కు పిండి పన్నులు వసూలు చేస్తున్నారు. సమస్యల్లో పుట్టి, సమస్యల మధ్య పెరుగుతూ, సమస్యలతో కాలం వెళ్లదీయాల్సి వస్తోందని పురప్రజలు వాపోతున్నారు. ప్లాస్టిక్ వినియోగం నియంత్రణలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఫలితంగా ఏ కాల్వలో చూసినా ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారుదలకు ఆటంకంగా కనిపిస్తున్నాయి. అధికారుల్లో సరైన చిత్తశుద్ధి లేకపోవడంతో

రేపల్లె మున్సిపల్ కార్యాలయం

లక్ష్యం గాడి తప్పుతుంది. సమస్య ఉందని అధికారులకు తెలియజేస్తే సమస్య కంచికి.. మనం ఇంటికి వెళ్ళే సందర్భాలు చోటు చేసుకుంటున్నాయి. వేలకు వేలు వేతనాలు తీసుకుంటూ ప్రజలకు మాత్రం న్యాయం చేయలేకపోతున్నారు. ముక్కుపిండి పన్నులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ సేవలందించడంలో చూపడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైన మున్సిపల్ అధికారులు స్పందించి దోమల నియంత్రణకు చర్యలు తీసుకుని ప్రజారోగ్యాన్ని కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

దీక్షల వద్ద ఎన్‌టిఆర్‌కు నివాళి అర్పిస్తున్న టిడిపి నేతలు

టిడిపి నిరసన దీక్ష

ప్రజాశక్తి - రేపల్లె

టిడిపి అధినేత చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక తప్పుడు కేసుతో అక్రమ అరెస్టు చేశారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని అన్నారు. బాబుతో నేను పేరుతో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో 4వరోజు నిజాంపట్నం మండలం టిడిపి నాయకులు పాల్గొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ద్వారా రెండున్నర లక్షల మందికి శిక్షణ ఇచ్చారని అన్నారు. వారిలో 80వేల మంది యువత మెరుగైన ఉద్యోగాలు పొందారని వివరించారు. జగన్ రెడ్డి వచ్చాక స్కిల్ డెవలప్మెంట్ అనేది లేకుండా చేసి చంద్రబాబుపై కక్ష సాధింపులకు దిగడం దుర్మార్గమని అన్నారు. అవినీతి జరిగిం దంటున్న స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలనే గతంలో విశాఖ వేధికగా జరిగిన పెట్టుబడిదారుల సదస్సులో జగన్ తమ ఆస్తిగా చూపించారని టీడీపీ నేతలు గుర్తు చేశారు. స్కిల్ డెవలప్మెంట్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని, అది తమ ఘనతే అన్నట్లు భారీ ప్రకటనలు ఇచ్చుకున్నారని అన్నారు. అప్పుడు అవినీతి కనిపించలేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్, పంతాని మురళీధరరావు, జీవి నాగేశ్వరరావు, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, ధర్మతేజ పాల్గొన్నారు. సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ చేస్తున్న టిడిపి కార్యకర్తలు, నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.

కేక్ కట్ చేస్తున్న మోపిదేవి, వెంకయ్యబాబు

వైసిపి రూరల్ కన్వీనర్‌గా గాదె వెంకయ్య బాబు

ప్రజాశక్తి - రేపల్లె

వైసిపి మండల నూతన కన్వీనర్లు నియమించినట్లు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు తెలిపారు. పార్టీలో క్రియాశీలకంగా బాధ్యతలు నిర్వహిస్తున్న గాదే వెంకయ్య బాబును రెండవసారి పార్టీ రూరల్ కన్వీనర్‌గా నియమించారు. ఈ సందర్భంగా వెంకయ్య బాబు కేక్ కట్ చేసి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావుకి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ప్రతీ గ్రామంలోనూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు వెంకయ్య బాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర సుస్థిరాభివృద్ధే లక్ష్యం : మోపిదేవి

ప్రజాశక్తి - రేపల్లె

ప్రజా సంక్షేమం, రాష్ట్ర సుస్థిరాభివృద్ధే లక్ష్యంగా సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని రాజ్యసభ అధ్యక్షులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం పోటుమెరక గ్రామంలో శనివారం నిర్వహించారు. ఇంటింటికీ పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చేసిన అభివృద్ధి చెబుతూ ప్రజల సమస్యలు తెలుసుకుని సత్వరం పరిష్కరించేందుకు సిఎం జగన్ గడప గడపకు కార్యక్రమం ప్రవేశపెట్టినట్లు చెప్పారు. ప్రతి ఇంట లబ్ది పొందినట్లు ప్రజలు విశేషంగా స్పందించారు. ఎన్నడూ లేనివిధంగా గ్రామంలో రూ. 9కోట్లకుపైగా లబ్ధిచేకూరిందని అన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని, రోడ్లు

గడప గడపకు కార్యక్రమంలో ఎంపి మోపిదేవి వెంకటరమణరావు

నిర్మించాలని ప్రజలు కోరారు. అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైసీపీ రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్యబాబు, సర్పంచ్ కాగితాల హనుమ, నాయకులు గరికపాటి భానుకోటి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మండలి అంజయ్య పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న వెంకటరత్నమ్మ

పౌష్టికాహారంపై అవగాహన

ప్రజాశక్తి - రేపల్లె

గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పిస్తున్నామని ఐసిడిసిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ ఆర్ వెంకటరత్నమ్మ అన్నారు. మహిళా, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పెద్ద అరవపల్లిలో ఇంటింటా పోషణ సంబరాలు – పోషణకు ఐదు సూత్రాలు వాల్ పోస్టర్‌ను సర్పంచ్ లోయ బాబు నాంచారయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ఆర్ వెంకటరత్నమ్మ మాట్లాడుతూ తక్కువ బరువు ఉన్న చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నెలరోజుల పాటు ప్రతి ఇంటికి పోషణ, పోషకాహారం, తాగునీరు, పచ్చదనం, పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఇంటింటికి తిరిగి తల్లిపాల విశిష్టత తెలియజేయాలని అన్నారు. పిల్లలకు టీకాలు, పెరటి తోటల పెంపకం గురించి వివరించారు.

పారదర్శకంగా సంక్షేమం అమలు : కృష్ణచైతన్య

ప్రజాశక్తి- సంతమాగులూరు

రాష్ట్రంలో కుల, మతాలకు అతీతంగా పారదర్శకంగా అన్ని సామాజిక వర్గాలకు, సమన్యాయం చేకూర్చిన ఏకైక ప్రభుత్వం తమదేనని శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్, వైసీపీ కన్వీనర్ బాచిన కృష్ణ చైతన్య తెలిపారు. మండలంలోని పత్తేపురం సచివాలయం పరిధిలోని బండివారిపాలెంలో 2వ రోజు గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగేళ్లుగా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. గ్రామంలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పనితీరును స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ మరో సారి జగనన్న సిఎం అయ్యేందుకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందని కోరారు.

గడప గడపకు కార్యక్రమంలో వైసిపి ఇన్‌ఛార్జి కృష్ణచైతన్య

పథకాలు అమలు చేస్తే శ్రీలంకలా మారుతుందని గతంలో చంద్రబాబు అన్న మాటలు గుర్తు చేశారు. కార్యక్రమంలో సర్పంచి పుడమి సరోజిని, జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ చింతా రామారావు, నాయకులు బండి వెంకటరావు, బండి శ్రీనివాసరావు, ఓరుగంటి కోటిరెడ్డి, అట్లా పెద్దవెంకటరెడ్డి, కొల్లి వెంకటరావు, బండి కోటిరెడ్డి పాల్గొన్నారు.

ఎరుపు రంగు దుస్తులతో చిన్నారులు

ఎరుపు ధైర్యాన్నిస్తుంది..

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

ఎరువు రంగు ప్రాముఖ్యతను గురించి పాఠశాల కరస్పాండెంట్ తోటకూర విజయ భాస్కర్ వివరించారు. మండలంలోని వంకాయలపాడు శ్రీ సాయిరామ స్కూలులో శనివారం ఎరుపు రంగు దినోత్సవాన్ని నిర్వహించారు. ఎరుపు రంగు బలాన్ని, బాధ్యతను, పరాక్రమాన్ని, ధైర్యాన్ని ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎరుపు రంగు దుస్తులతో పాఠశాలకు హాజరయ్యారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

రోటరీ ఆధ్వర్యంలో కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి - పంగులూరు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి సహకారంతో 126మందికి గ్రామంలో శనివారం కళ్ళజోళ్ళు పంపిణీ చేసినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు కరణం హనుమంతరావు తెలిపారు. ఈనెల 13న రోటరీ క్లబ్ పర్యవేక్షణలో శంకర్ కంటి వైద్యుల ద్వారా కంటి పరీక్షలు చేశారు. వారిలో శుక్లముల ఆపరేషన్ చేయించుకున్న వారికి ఉచితంగా కళ్ళజోళ్ళ పంపిణీ చేశారు. శుక్లముల ఆపరేషన్లు చేయించుకున్న వారిని డాక్టర్ దీక్ష గుప్తా పరిశీలించి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో క్యాంపు కన్వీనర్ చిలుకూరి వీరరాఘవయ్య, సభ్యులు తాటి చిన

కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిదులు

సుబ్బారావు, పెంట్యాల జగదీశ్వరరావు, జాగర్లమూడి సుబ్బారావు (జెకేసి), పోతిని ప్రసాద్, రాయిని వెంకట సుబ్బారావు, గుడిపూడి రామారావు లు పాల్గొన్నారు.

ఓజోన్ దినోత్సవం

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ కెఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో వృక్ష, జంతు, రసాయన శాస్త్ర విభాగాలు సంయుక్తంగా ఎకోవ క్లబ్, ఎన్ఎస్ఎస్ విభాగాల సహకారంతో ఓజోన్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి మోహన్ రావు అధ్యక్షత వహించారు. ఓజోన్ పొర ప్రాముఖ్యతను, దాని క్షీణతకు గల కారణాలు, నివారణ మార్గాలను విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహిత ప్రవర్తనను అలవర్చుకోవాల్సిన అవసరం ఉందనన్నారు.

ధరలు లేక.. పెట్టుబడి రాక..

- పడిపోయిన బత్తాయి ధరలు
- నష్టాలబాటలో రైతులు

లారీకి బత్తాయి కాయలు లోడ్ చేస్తున్న కూలీలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

బత్తాయి రైతులకు ఈ ఏడాది నిరాశే మిగిలింది. గత ఏడాది ఇదే సీజన్‌లో బత్తాయి ధర టన్ను రూ. 40 వేలు పలికింది. ప్రస్తుతం టన్ను బత్తాయి రూ. 25 నుంచి రూ. 30 వేలు మాత్రమే పలుకుతుంది.

జిల్లాలో బత్తాయి సాగు విస్తీర్ణం ఇదీ..

యర్రగొండపాలెం మండలంలో 720.77 ఎకరాల్లో బత్తాయి తోటలు సాగు చేశారు. పుల్లలచెరువులో 294.16 ఎకరాలు, త్రిపురాం తకంలో 938.34 ఎకరాలు, పెద్దదోర్నాలలో 196.44 ఎకరాలు, పెద్దారవీడులో 251.39 ఎకరాలు, దొనకొండలో 310.60 ఎకరాలు, కురిచేడులో 125.87 ఎకరాలు, ముండ్లమూరులో 189.69 ఎకరాలు, దర్శిలో 137.33 ఎకరాలు, మార్కాపురంలో 352.64 ఎకరాలు, అర్ధవీడులో 475.48 ఎకరాలు, కంభంలో 51.41 ఎకరాల్లో, తర్లుపాడులో 370.09 ఎకరాలు, కొనకనమిట్ల లో 12.04 ఎకరాలు, పొదిలిలో 20.46 ఎకరాలు, తాళ్లూరులో 517.78 ఎకరాలు, నాగులుప్పల పాడులో 0.20 ఎకరాలు, మద్దిపాడులో 37.58 ఎకరాలు, చీమకుర్తిలో 6.48 ఎకరాలు, మర్రిపూడిలో 52.97 ఎకరాలు, బేస్తవారిపేటలో 598.63 ఎకరాలు, రాచర్లలో 62.86 ఎకరాలు, గిద్దలూరులో 38.90 ఎకరాలు, కొమరోలులో 32.51 ఎకరాలు , వెలిగండ్లలో 195.79 ఎకరాలు , కనిగిరిలో 464.46 ఎకరాలు, కొండపిలో 58.92 ఎకరాలు, పొన్నలూరులో 59.33 ఎకరాలు , పిసిపల్లిలో 1067.80 ఎకరాలు, సిఎస్‌పురంలో 24.03 ఎకరాలు , పామూరులో 356.34 ఎకరాలు , శింగరాయకొండలో 1.67 ఎకరాలు కలిపి మొత్తం 8243.96 ఎకరాల్లో బత్తాయి తోటలు సాగు చేస్తున్నారు.

తగ్గిన దిగుబడి..

బత్తాయి అధికంగా సాగయ్యే జిల్లాల్లో ప్రకాశం జిల్లా ఒకటి. జిల్లాలో 38 మం డలాలకు గాను 32 మండలాల్లో పంట సాగు చేస్తున్నారు. అత్యధికంగా కనిగిరి నియోజకవర్గంలోని పిసిపల్లి మండలంలో 1067 ఎకరాల్లో సాగు చేశారు. త్రిపురాంతకంలో 938, యర్రగొండపాలెంలో 720 ఎకరాల విస్తీర్ణంలో బత్తాయి తోటలు ఉన్నాయి.

ఈ ఏడాది వాతావరణ అననుకూల పరిస్థితుల నేపథ్యంలో ప్రస్తుత సీజన్ కాపులో ఎకరాకు ఐదు నుంచి ఎనిమిది టన్నులకు మించి దిగుబడి రావడం లేదని రైతులు చెబుతున్నారు. వాతావరణం అనుకూలంగా ఉంటే కాయ నాణ్యత పెరిగే అవకాశం ఉంటుందంటున్నారు. పశ్చిమ ప్రాంతంలో నీటి కోసం కొంత ఇబ్బంది పడ్డారు. మిగిలిన ప్రాంతాల్లో వర్షాలు కురవడం, బోర్ల నుంచి నీళ్ల వస్తుండడంతో దిగుబడులు పెరిగే అవకాశం ఉందని ఉద్యానవనశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో మార్చి, ఏప్రిల్‌లో మంచి ధర పలికింది. మేలో టన్ను సుమారు రూ.35 వేల నుంచి రూ.40 వేల మధ్య పలికింది. ప్రస్తుతం రూ. 25 వేలు నుంచి రూ. 30 వేలు మాత్రమే పలుకుతుంది.

ఉత్తరాది రాష్ట్రాలకు..

జిల్లాలో సాగయ్యే బత్తాయి ఎక్కువగా ఉత్తరాది రాష్ట్రాలకు ఎగుమతి అవుతోంది. ఢిల్లీ, యూపి, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలకు ఎగుమతి అవుతోంది. అదేవిధంగా హైదరాబాద్, చెన్నై, విజయవాడ మార్కెట్‌లకు ఎగుతమతి అవుతుంది. యర్రగొండపాలెం ప్రాంతం నుంచి కలకత్తా, ఢిల్లీ, ముంబాయి తదితర నగరాలకు రోజుకు రెండు లారీల చొప్పున బత్తాయిలు ఎగుమతి చేస్తున్నారు.

ఆశించిన ధర లేదు

దుగ్గె పరంజ్యోతి, రైతు, గంగుపల్లి

బత్తాయికి ప్రస్తుతం ఆశించిన ధర లేదు. బోర్లలో నీరు లేకపోవడంతో కాయలు బాగా ఊర లేదు. ఎకరాకు ఏడు క్వింటాళ్ల కాపే వచ్చింది. కాయ ఊరితే దిగుబడి బాగా పెరిగేది. రెండు ఎకరాల తోటలో మొదటి కోత 12 టన్నుల దిగుబడి వచ్చింది. ధర తగ్గడంతో లాభాలు రాలేదు.

సంగ్రామం

చంద్రబాబు అరెస్టుతో టిడిపి -వైసిపి మధ్య సంగ్రామం ప్రారంభమైంది. టిడిపి పరిస్థితి తారుమారైంది. ఆయన అరెస్టు ముందే ఊహించిందే నంటున్నారు. అయినప్పటికీ ఒక్కసారిగా పార్టీ ఎజండా మారి పోయింది. ప్రభుత్వంపై దండెత్తే కార్యక్రమాల దిశగామారింది. చంద్రబాబును రక్షించుకునేందుకు న్యాయపోరాటాలతోపాటు రాజకీయ వ్యూహాలకు దిగారు. సిఎం జగన్ కక్షతో చంద్రబాబును ఒట్టిపుణ్యానికి జైలులో పెట్టారనే అంశాన్ని జనంలోకి తీసుకుపోవడంలో సఫలమవుతున్నారు. ఇక మాంత్రికుడిప్రాణం ఎక్కడో ఉన్నదన్న చందంగానే చంద్రబాబు భవిష్యత్ ఇపుడు ఢిల్లీలోని పెద్దల చేతిలో ఉందనేది దేశం పార్టీ నేతలు గుర్తించారు. ఆ దిశగా పావులు కదుపుతున్నారు. ఎప్పుడు బయటకు వస్తాడని ఎదురు చూస్తున్నారు.ఇపుడు అందరూ రాజమండ్రి వైపు చూస్తున్నారు. బెయిల్ రానందున టిడిపి వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అండగా నిలిచారు. ఇక ప్రభుత్వం కూడా నిర్భంధాలను వేగం చేసింది.చంద్రబాబు అరెస్టు.. రిమాండ్‌కు వ్యతిరేకంగా బంద్‌కు పిలుపునిచ్చారు. ఒంగోలులో బంద్‌లో పాల్గొన్న నేతలపై నాన్‌బెయిల్‌బుల్ కేసులు పెట్టారు. అణచివేతలు మొదలయ్యాయి. రెండు పార్టీల నడుమ రాజకీయవైరం కూడా పెరిగింది. ఇదే సమయంలో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. ఇవి కూడా రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించాయి. ఇదే సమయంలో టిడిపి-జనసేన మధ్య కుదిరిన రాజకీయపొత్తు కూడా చర్చకు తావిస్తోంది. రెండు పార్టీలు కలిసి పోటీకి నిర్ణయం తీసుకున్నట్లు జనసేన అధినేత ప్రకటన కూడా ఓ కీలక అంశంగా ముందుకొచ్చింది. ఏదేమైనా చంద్రబాబు అరెస్టు ఇపుడు హాట్ టాపిక్ అయ్యింది. రెండు పార్టీల నడుమ ఎన్నికలకు ముందే యుద్ధానికి తెరలేపింది. జనసేనకు కూడా పాత్ర దొరికింది. అంతిమంగా ప్రజా సమస్యలు పక్కదారి పట్టాయి.ప్రభుత్వానికి అటు చంద్రబాబుపై కక్షతీర్చుకునే ఎజండా సఫలమవ్వడంతోపాటు జనం సమస్యలూ పక్కదారి పట్టడం కూడా ఆర్థికంగా కలిసొచ్చే అంశం.

నాయకత్వ సంక్షోభంలో ఉన్న వైసిపిని గట్టెక్కించేందుకు దక్షిణ జిల్లాల వైసిపి కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి పర్యటన ఎంత మేరకు మేలు చేస్తుందనేది చూడాలి. రెండు రోజులపాటు సాగిన భేటీలు, సమీక్షలు గరంగరంగానే సాగాయి. కొట్లాటల వరకూ వెళ్లాయి. ఫిర్యాదులు, ఆరోపణలు జరిగాయి. ఎమ్మెల్యేలకు టికెట్లు ఇవ్వద్దని మండలస్థాయి నేతలు హెచ్చరికలు నియోజకవర్గాల్లో వినిపించాయి. ఇదే పార్టీలో ఉన్న అంతర్గత ప్రజాస్వామ్య పరిస్థితికి అద్దం పడుతోంది. సమన్వయ లోపం స్పష్టమైంది. ఇక సమీక్షల అనంతరం అందరిలోనూ అయోమయం ఉంది. ఎమ్మెల్యేలకు ఎవరికీ తిరిగి టిక్కెట్లపై ధీమాలేదు. మంత్రి ఆదిమూలం సురేష్ కూడా ఇదే పరిస్థితి. నియోజకవర్గాల్లో పరిస్థితి ఎలా ఉందో కో ఆర్డినేటర్‌కు తేటతెల్లమైంది. విభేదాల పుట్టగా పార్టీ మారిందనేది వాస్తవం. నాయకత్వంలో కొద్ది రోజులుగా ఉన్న అనిశ్చితిని ఈ సమీక్షలు రుజువు చేశాయి. రెండు రోజులపాటు సాగిన భేటీల్లో ఏం జరిగిందనేది చూస్తే సీనియర్ నేత బాలినేనికి పగ్గాలు అప్పగించడం ఒక్కటే కొత్త పరిణామం. ఆయనకు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలో అన్నీ తానై చూసుకుంటారని వెల్లడించారు. ఏం చేయాలో అదే జరిగింది. కొద్ది రోజులుగా బాలినేని డిమాండ్లపై ఏం చేయాలో తర్జనభర్జనలో ఉన్న వైసిపి అగ్రనేతలు ఎట్టకేలకు ఆయనకే జిల్లాను వదిలేశారు. ఆయన అనుకున్నది సాధించారు. వైసిపికి ఇంతకన్నా గత్యంతరం కూడా లేని పరిస్థితే. బాలినేనిని పక్కన బెట్టాల్సిన అవసరం వాస్తవంగా లేవు. ప్రాధాన్యతల పైనే ఆయన మనస్థాపానికి గురయ్యారు.ఏదేమైనా బాలినేనికి తగిన ప్రాధాన్యత ఇవ్వడంతో ఆయన ఇపుడు కొత్త జోష్‌తో ముందుకు సాగుతున్నారు.

జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించాలని, వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేయాలని, జిల్లాకు రూ.10వేల కోట్లు కేటాయించాలని, జిల్లా సమగ్రాభివృద్ధికి చర్యలు చేపట్టడం ఇలా అనేక డిమాండ్లతో సిపిఎం జిల్లా నాయకత్వం పాదయాత్ర చేపట్టింది. దర్శి నియోజకవర్గం దొనకొండ నుంచి ప్రారంభమైన పాదయాత్ర వెలిగొండ ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటించింది.అక్కడ నుంచి మార్కాపురం నియోజకవర్గం ద్వారా కనిగిరి నియోజకవర్గంలోకి ప్రవేశించింది. ఈ పాదయాత్రలో జనం సమస్యలు అనేకం వస్తున్నాయి. గ్రామాల్లో వివిధ సమస్యలపై జనం పాదయాత్ర బృందానికి అర్జీలు ఇస్తున్నారు. వాటిని పరిష్కరించాలని సిపిఎం నేతలు ఎక్కడికక్కడే అధికారులను కోరుతున్నారు. నిర్వాసితుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. సాగునీరు, తాగునీరు. గ్రామాల్లో కనీససౌకర్యాలు, మౌళిక వసతులు, ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణాలు సమస్యలపై ఎక్కువ అర్జీలు అందాయి. ప్రధాన పార్టీలు ఎన్నికల వ్యూహాల్లో ఉన్నాయి.అధికారమే ఎజండాగా పోతున్నారు. సిపిఎం అందుకు భిన్నంగా గ్రామాల్లో జనం సమస్యలపై దృష్టిసారించింది. జిల్లా వ్యాప్తంగా పర్యటించి జిల్లా సమగ్రాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై పాదయాత్ర చేపట్టింది.ప్రస్తుతం కనిగిరి నియోజకవర్గంలో పాదయాత్ర సాగుతోంది. ఇక్కడ తాగునీరు. ఫ్లోరిన్ వల్ల కిడ్నీల సమస్యలు, వైద్యం, సాగునీరు, కరువు వంటి సమస్యలు ఎక్కువగా ముందుకు వస్తున్నాయి. జిల్లా సమగ్రాభివృద్ధి నినాదంతో పూర్తిగా ప్రజల ఎజండాతో సిపిఎం పాదయాత్ర సాగుతోంది.

పేదల సంక్షేమానికి కృషి : మంత్రి

ప్రజాశక్తి-పుల్లలచెరువు

పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. మండల పరిధిలోని నరజాముల తాండాలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేయడం తగదన్నారు. నాడు- నేడు పథకం ద్వారా రాష్ట్రంలో 50 వేలకుపైగా పాఠశాలలు, ఆసుపత్రుల రూపురేఖలు మారిపోయాన్నారు. ముఖ్యమంత్రి జగన్ సంక్షేమ పథకాల ద్వారా లక్షలాది కుటుంబాలకు లబ్ధి చేకూరుస్తున్నారని వివరించారు. అనంతరం రూ. 40 లక్షలతో నిర్మించిన సచివాల యాలన్ని ప్రారంభించారు. తొలుత సుగాలీలు సాంప్రదాయ నృత్యాలతో మంత్రి సురేష్‌కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బివి.సుబ్బారెడ్డి, జడ్‌పిటిసి వాగ్యా నాయక్, ఎంపిటిసి లింగంగుంట్ల రాములు, సర్పంచి బాలు నాయక్, తహశీల్దారు దాసు, ఎంపిడిఒ మరియదాసు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సురేష్‌కు స్వాగతం పలుకుతున్న సుగాలీలు